1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శుక్రవారం | మార్చి 14, 2025 | www.navatelangana.com

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయం(బాలుర) పాఠశాలఅవంతిపురం మిర్యాలగూడ నల్గొండ జిల్లాలో 6,7,8, 9 వ తరగతి(ఇంగ్లీష్ మీడియం) లో 2025-26 విద్యా సంవత్సరానికి ఖాళీ సీట్లలో ప్రవేశం కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ , ఓసి, ఈ బీసీలకు చెందిన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఆన్లైన్లో ఈనెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు . ఏప్రిల్ 20 జరిగే ప్రవేశ పరీక్షలో కనబరిచిన ప్రతిభ ,రిజర్వేషన్ల ఆధారంగా విద్యార్థులు ఎంపిక చేయనున్నట్టు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

నవ తెలంగాణ- మిర్యాలగూడ రూరల్

పట్టణంలోని 33/11 కేవీ ఎఫ్‌సీఐ సబ్ స్టేషన్ నుంచి వచ్చే ఎఫ్‌సీఐ ఇండస్ట్రియల్ టు ఫీడర్ కింద లైన్ పనులను నడుస్తున్నందున నేడు ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు ఎంఆర్ఐ మిల్లు వైపు ఉన్న మిల్లులన్నింటికి విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందనివిద్యుత్ టుటౌన్ ఏఈ రవీందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదేవిధంగా రాఘవ థియేటర్ నుంచి మోర్ సూపర్ మార్కెట్ వరకు రెడ్డి కాలనీలోని రామాలయం, ముత్తిరెడ్డికుంటలోని ట్రాన్స్‌ఫార్మర్ వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

సీపీఐ(ఎం) మాజీ కౌన్సిలర్ మృతి

- నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే జూలకంటి



నవతెలంగాణ-మిర్యాలగూడ

సీపీఐ(ఎం) నాయకుడు మాజీ కౌన్సిలర్ ఎం ఎం ఖాన్ (75) అన్నారోగ్యం తో గురువారం హైదరాబాద్‌లో మృతి చెందారు. మిర్యాలగూడలోని అశోక్ నగర్‌కు చెందిన ఎం ఎం ఖాన్ అశోక్ నగర్ కౌన్సిలర్ గా పని చేశారు. సీఐటీయూ నాయకుడిగా, అవాజ్ రాష్ట్ర నాయకుడిగా పని చేశారు. అంతకుముందు ఆర్టీసీ లో కండక్టర్ గా విధులు నిర్వర్తించారు. ఆ తర్వాత అమెరికా కు వెళ్లి పోయారు. కొన్ని సంవత్సరాల తర్వాత ఇండియాకు తిరిగి వచ్చి హైదరాబాదులో అమ్మ ఆస్పత్రిని ఏర్పాటు చేశారు. హైదరాబాదులో అనేక బ్రాంచ్లు ఏర్పాటు చేయడంతో పాటు మిర్యాలగూడలో కూడా న్యూ అమ్మ ఆస్పత్రిని ఏర్పాటు చేశారు. కొన్ని అనారోగ్య సమస్యల కారణంగా గత కొంతకాలంగా ఇంటికే పరిమితమయ్యారు. గురువారం ఉదయం మృతి చెందారు. ఎంఎం ఖాన్‌కు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు.

జూలకంటి నివాళ్ళు

ఎంఎం ఖాన్ మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి దంపతులు హైదరాబాదులో సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులు అర్పించారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటు అన్నారు.

నేడు అంత్యక్రియలు

ఎం ఎం ఖాన్ అంత్యక్రియలు నేడు శుక్రవారం మిర్యాలగూడలో జరగనున్నాయి. గురువారం మధ్యాహ్నం ఆయన మృత దేహాన్ని మిర్యాలగూడలోని ఆయన స్వగ్రాహంలో ఉంచారు. మృతదేహానికి అయా రాజకీయ పార్టీల నాయకులు పరామర్శించి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, డా.మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, ఆయూబ్, రాగిరెడ్డి మంగా రెడ్డి, పరుశురాములు, ఎండి అంజాద్, జర్నలిస్టులు ఖాజా హామీదోద్దీన్, ఎండి అస్లాం, ఆయూబ్, ఖాజా నాజిమోద్దీమ్, ఎల్ మాధవ రెడ్డి, మంద లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

కొత్త అశోక్ స్థూపావిష్కరణ

- ఆశోక్ మృతి తీరని లోటు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

సీపీఐ(ఎం)పెద్ద బండ శాఖ సభ్యులు కొత్త అశోక్ స్మారక



స్థూపాన్ని బుధవారం రాత్రి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పెద్ద బండ స్మశాన వాటికలో ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సంతాప సభలో వీరారెడ్డి మాట్లాడుతూ చిన్నతనంలోనే యువజన సంఘం లో పని చేస్తూ ఆ పార్టీ వైపు ఆకర్షితులై పెద్ద బండ ప్రాంతంలో కార్మికులు కష్టజీవులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అశోక్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆయన మరణం పార్టీకి, పెద్దబండ ప్రాంతానికి తీరని లోటు అని అన్నారు. ఆయన కోరుకున్న దోపిడి లేని సమాజాన్ని సాధించడం కోసం యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అశోక్ కుటుంబానికి సిపిఎం ఎల్లప్పుడూ అండదండగా ఉంటుందని అన్నారు. ఆ పార్టీ 20వ వార్డు పెద్ద బండ శాఖ కార్యదర్శి పాక లింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ,పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ ,గాదె నరసింహ ,కోట్ల అశోక్ రెడ్డి ,సలివోజు సైదాచారి, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, ఆళ్ల బసవయ్య, శాఖ సభ్యులు నోముల యాదయ్య, మన్నే శంకరయ్య, కోట సైదులు,పాక పరమేష్ బొజ్జ సైదులు బోయపల్లి చంద్రమ్మ ,బోల్లా లింగమ్మ ,వెంకటమ్మ ,రాధాకృష్ణ ,శంకర్ కుటుంబ సభ్యులు గణేష్ మహేష్ పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

- కలెక్టర్ ఇలా త్రిపాఠి
- ఘనంగా ప్రారంభమైన జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పేర్కొన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు. గురువారం జరిగిన. జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్- 2025 ప్రారంభోత్సవ కార్యక్రమంల్లో కలెక్టర్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ప్రారంభించారు. జిల్లా పోలీస్ శాఖలోని విభాగాల వారీగా చేసిన అద్భుతమైన పెరేడ్ ను తిలకించారు. అనంతరం స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ఫ్లాగ్‌ను ఆవిష్కరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పాఠశాలల సందర్శనకు వెళ్లినప్పుడు బందోబస్తుగా వచ్చిన పోలీస్ అధికారులు సిబ్బందిని చూసి విద్యార్థులు స్ఫూర్తి పొందడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. పోలీస్ అంటేనే ఒత్తిడి తో కూడుకున్న ఉద్యోగమన్నారు.పోలీస్ శాఖలో పనిచేస్తున్న అధికారులు సిబ్బంది శారీరక స్ఫూర్తితో పాటు మానసికంగా అలర్ట్ కావాలని అందుకోసం క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. క్రీడల ద్వారా సమతుల్యమైన శారీరక మానసిక అభివృద్ధి పొందుతుందన్నారు. పోలీస్ శాఖకు టీమ్ స్పిరిట్ చాలా ముఖ్యమన్నారు.

ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖలో పనిచేసే అధికారులకు, సిబ్బందికి క్రీడలు ఎంతగానో ఉపయోగ పడతాయి ఇవి నిత్యజీవితంలో భాగంగా చేసుకొంటే ఆరోగ్యంగా ఉంటారన్నారు. క్రీడల ద్వారా మానసికోల్లాసం,శారీరక దృఢత్వం కలిగి ఉంటుందని ఇవి ముఖ్యంగా పోలీసు శాఖలో వివిధ డ్యూటీలో విధులు నిర్వర్తిస్తున్న సమయంలో ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రతి ఒక్కరికీ స్పోర్ట్స్ లైఫ్ స్టైల్ గా ఉండాలని ఎంచుకోవాలన్నారు. ఈ పోటీలలో నల్లగొండ, మిర్యాలగూడ,దేవరకొండ డివిజన్ల తోపాటు నల్లగొండ ఏ.ఆర్ విభాగం జట్లు కూడా ప్రాతినిధ్యం వహించాయి. సుమారు 300 మంది అధికారులు సిబ్బంది ఈ పోటీలలో పాల్గొనున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి మౌనిక ఐపీఎస్,ఎస్బి డీఎస్పీ రమేష్, డిటిసి డీఎస్పీ విఠల్ రెడ్డి, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు,ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు,సిఐలు,ఆర్.ఐ.లు,యస్.ఐలుఆర్.యస్.ఐలు,వ్యాయామ ఉపాధ్యాయులు మరియు పోలీసు క్రీడా కారులు పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా. ఆదాయాన్ని సృష్టించుకోవాలి

సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాలు ఆదాయాన్ని సృష్టించుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోలార్ యూనిట్లను జాగ్రత్తగా పర్యవేక్షణ చేయడం ద్వారా ఆదాయం పొందవచ్చన్నారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, కట్టంగూరు మండలం, అయిటిపాములలో ఏర్పాటుచేసిన కట్టంగూరు స్వచ్ఛ శక్తి సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక సాయం అందజేయడం ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన యూనిట్లను అయిటిపాముల స్వయం సహాయక మహిళా సంఘాలు నెలకొల్పాయన్నారు. ఇందుకు సంబంధించి సుమారు 50 లక్షల రూపాయల చెక్కును రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్వయం సహాయక మహిళా సంఘాలకు అందజేశారు. దీని ద్వారా అయిటి పాముల గ్రామంలో సుమారు 50 గృహాలలో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి చర్యలు తీసుకోగా, వారు ఉత్పత్తి చేస్తున్న సోలార్ విద్యుత్ ఉత్పత్తి, వస్తున్న ఆదాయం, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వచ్ఛ శక్తి యూనిట్లో ఆన్లైన్ ద్వారా సోలార్ విద్యుత్ యూనిట్ల లోని బ్యాటరీల పరిస్థితి, ఉత్పత్తి తదితరాంశాలను పరిశీలించారు. నర్సరీ పెంచేందుకు స్థలాన్ని ఏర్పాటు ఇవ్వాలని నరసింహ రెడ్డి కోరగా అవసరమైన స్థలాన్ని చూడాలని ఆమె తహసీల్దార్‌ను ఆదేశించారు. కలెక్టర్ వెంట కట్టంగూరు రైతు ఉత్పత్తుల సమాఖ్య అధ్యక్షులు నంద్యాల నరసింహారెడ్డి, స్వచ్ఛ శక్తి కేంద్రం ప్రతినిధి సుధాకర్, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, తదితరులు ఉన్నారు.

నాంపల్లి సీఐగా దూది రాజు

నవతెలంగాణ-మర్రిగూడ



నాంపల్లి సీఐగా దూది రాజు గురువారం బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న ఈయన బదిలీపై ఇక్కడి కి వచ్చారు.ఇక్కడ పనిచేసిన సీఐ నవీన్ కుమార్ హైదరాబాద్ కు బదిలీపై వెళ్లారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని,ప్రజలు పోలీసులకు సహకరించాలని,డ్రగ్స్ రహిత సమాజంగా మార్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

మొదటి మహిళ రచయిత్రి మొల్లమాంబ :ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడ



మొదటి మహిళ రచయిత్రి మొల్లమాంబ అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ప్రముఖ రచయిత్రికుమ్మరి మొల్లమాంబ 560 వ జయంతి సందర్భంగా గురువారం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు విగ్రహ ఆవిష్కరణ చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్ట మొదటి మహిళా రచయిత్రి మొల్లమాంబ అని అన్నారు.ఆమె రచించిన మొల్ల రామాయణం ఆ రోజుల్లో ఎంతో ప్రసిద్ధి చెంది ఆమె మంచి కీర్తి గడించిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బీఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

నూతన ఎంపీడీవోగా బండారు యాదగిరి

నవతెలంగాణ-చండూరు



నూతన ఎంపీడీవోగా బండారి యాదగిరి బుధవారం చార్జ్ షీట్ తీసుకొని పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన సిద్దిపేట జిల్లా నుండి బదులు పై చండూరు కు వచ్చారు. ఇక్కడ ఎంపీడీవో పనిచేసిన రాంరెడ్డి బదిలీపై సిద్దిపేట జిల్లాకు వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవో యాదగిరి మాట్లాడుతూ మండల అభివృద్ధి దిశగా, తనవంతుగా అభివృద్ధి సహకరిస్తారని తెలిపారు. ఆయన వెంట సూపర్డెంట్ నరసింహ ఉన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

నవతెలంగాణ-వేములపల్లి



అక్రమ అరెస్టులు,నిర్బంధాలతో విద్యార్థి ఉద్యమాలను ఆపలేరని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్ట సంపత్ అన్నారు.గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టే చలో అసెంబ్లీ కార్యక్రమం సందర్భంగా పోలీసులు ముందస్తు అరెస్టులు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కి చిత్తశుద్ధి ఉంటే సర్కార్ విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలన్నారు.లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆందోళన లను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

చెరువుగట్టు గ్రామ పంచాయతీ పరిధిలో వేలంపాట నిర్వహణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్ పల్లి మండల చెరువుగట్టులో గురువారం కొబ్బరికాయల అమ్మకపువేలంపాట నిర్వహణ, ఎంపీఓ సుధాకర్ ,పంచాయతీ కార్యదర్శి గీతాంజలి సమక్షంలో నిర్వహించారు. వేలం పాటలో మొత్తం పదిమంది పాల్గొన్నారు, వారిలో ప్రభుత్వ ఉజ్జయింపు ధర కన్నా ఎక్కువగా పాడి 52 లక్షలకు దెందె లింగయ్య వేలం హక్కులను సొంతం చేసుకున్నారు. వేలంపాట నందు గట్టుపల్లి సైది రెడ్డి, కొండేటి వేణు, పానుగుల్ల శంకర్, దయ్యాల లింగస్వామి, రేగట్టే నరసింహారెడ్డి, దయ్యాల శంకర్, గంటా శేఖర్, వంపు శివశంకర్, కూకుట్ల శ్రీకాంత్ మొదలగువారు డిపాజిట్ దారులుగా ఉన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఎండిపోయిన వరిచేలకు..
రూ.30 వేల నష్టపరిహారమివ్వాలి


మునుగోడు


కొండమల్లేపల్లి


చండూరు

- రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం..

నవతెలంగాణ-మునుగోడు

ఎండిన వరి పంట పొలాలకు నష్టపరిహారం ఎకరానికి రూ.30వేల చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలంరాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కల్వలపల్లి రెవిన్యూ గ్రామ పరిధిలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఎండిన వరిచేలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వలపల్లి గ్రామంలో వరి సాగు చేసిన రైతులు 630 మంది , ఎండిపోయిన పంట సాగు 160 ఎకరాలు , 560 రైతులు సాగుచేసిన వరి సాగు ఎండిపోవడంతో తీవ్రంగా నష్టపోయారన్నారు. వ్యవసాయ అధికారులు,రెవెన్యూ అధికారులుగ్రామాలను సందర్శించి పంటల వారీగా, రైతుల వారిగానష్టపరిహారం అంచనా వేసిఎకరానికి వరి పంటకు రూ. 30 వేలు, మిర్చికి40 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

కల్వలపల్లి గ్రామ ప్రజలకు బస్సు కష్టాలు తీరేది ఎప్పుడో

కరోనా సమయంలో నిలిచిపోయిన బస్సు రవాలను కల్వలపల్లి గ్రామానికి పునర్ ప్రారంభించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం కోరారు. కల్వలపల్లి గ్రామంలో పోరుబాట పలు వార్డులలో సమస్యలపై సర్వే చేశారు. నల్గొండ డిపో నుండి దోమలపల్లి , కల్వలపల్లి , పులిపలుపుల గ్రామం నుండి మునుగోడుకు వెళ్లే బస్సు రవాణాను నిలిపివేశారని వెంటనే పునర్ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్ , వంటేపాక రమేష్ , లక్ష్మయ్య , మల్లేష్, సైదులు , ఎల్లయ్య, రాములు, అంజయ్య , లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : ఉండటానికి ఇల్లు లేక పూరి గుడిసెలలో నివాసముంటున్నటువంటి పేదలందరికీ కూడా ప్రభుత్వం మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ అన్నారు. గురువారం కొండమల్లేపల్లి పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో సిపిఎం ఇంటింటా పోరుబాట కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ కాలనీ 115 వ సర్వే నెంబర్లో గత 23 సంవత్సరాలుగా పేద ప్రజలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని గత ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పి ఒకరికి కూడా ఇల్లు ఇవ్వలేదని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పూరి గుడిసెల్లో నివాసముంటున్నటువంటి ప్రతి పేదవాడి కూడా మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా ఇండ్లు ఇండ్లు నిర్మించుకునే వారికి 6, లక్షలు ఇవ్వాలని అదేవిధంగా ఎస్సీలకు 15 లక్షల రూపాయలను ఇండ్ల నిర్మాణానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, కరెంటు వంటి మౌలిక సమస్యలు ఉన్నాయని అట్టి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం నాయకులు కావలి కృష్ణయ్య, ఆర్. సత్యనారాయణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : మండలంలోని నెల్లిబండ గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం ఇంటింటికి తిరిగి ప్రజలను, రైతులను, మహిళలను ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ మాట్లాడుతూ నెల్లిబండ గ్రామం ఇందిరమ్మ ఇండ్లకు పైలట్


నకిరేకల్

ప్రాజెక్టుగా ఎంపిక చేయబడ్డదన్నారు ఈ గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో రైతుల పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన ఓరుగంటి శ్రీను రైతు మూడెకరాల 20 గుంటల పొలమును కౌలు తీసుకొని సాగు చేయుచుండగా నీరు లేక రెండు ఎకరాలు ఎండిపోయిందన్నారు. మూడు ఎకరాలకు సుమారు రూ. 1.70 లక్షలు ఖర్చు చేశానని రైతు ఆవేదన వ్యక్తం చేసినట్లు వివరించారు. గ్రామానికి దక్షిణం వైపున ఎస్ఎల్బిసి మెయిన్ ప్రవహిస్తున్న ఇక్కడి రైతులకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు అధికారులు కెనాల్ నుండి లిఫ్ట్ ద్వారా గ్రామానికి పైభాగం ఉన్న ఎర్రకుంటను నింపినట్లైతే భూగర్భ జలాలు పెరిగి సుమారు 90 ఎకరాల వరకు సేద్యం లోకి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు యానాల వెంకట రంగారెడ్డి, మర్రి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

చండూరు : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి,పేదలను ఆదుకోవాలని సీపీఐ(ఎం) చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. గురువారం చండూరు మండల పరిధిలో తాస్కాని గూడెం గ్రామంలో ప్రజా సమస్యలపై ప్రజా పోరుబాట కార్యక్రమంలో భాగంగా సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వంఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి, ఓట్లు వేయించుకొని ఇప్పుడు అధికారంలోకి వచ్చి హామీలను అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇతర సంక్షేమ పథకాలు అందించాలనిఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి ఈరటి వెంకటయ్య, ఆ గ్రామ ప్రజలు ధర్మయ్య, బిక్షమయ్య, రాములు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు..

నాంపల్లి: మండలంలోని కేతెపల్లి, మేళ్ళవాయి, గ్రామాల్లో


నాంపల్లి

ప్రజా పోరు బాటలో భాగంగా సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ కేతెపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వృద్ధులు మండల కేంద్రానికి పోవాలంటే బస్సు సౌకర్యం లేక నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. తక్షణమే దేవరకొండ డిపో మేనేజర్ స్పందించి గ్రామానికి బస్సులు వచ్చే విధంగా చూడాలని కోరారు. మేళ్లవాయి గ్రామంలో సుమారు 20 ఏళ్ల క్రితం పార్టీ ఆధ్వర్యంలో ఎర్రజెండాలు పాతి ఆక్రమించుకున్న 120 ఇంటి ప్లాట్ల కు గతంలో ఇండ్లు నిర్మించుకున్నారు. తక్షణమే ఏనేమిద ఇండ్లకు అన్నిటికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సర్వే కార్యక్రమంలో ఆ పార్టీమండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, పలేట్టి వెంకటయ్య సైదులు వెంకటయ్య సత్తయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.

లిటిల్ ఫ్లవర్‌లో విద్యార్థుల శాస్త్ర వైజ్ఞానిక ప్రదర్శన

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని హౌజింగ్ బోర్డులోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ఉన్నత పాఠశాల చిన్నారులు, సీనియర్ జీనియస్ పేరుతో శాస్త్ర వైజ్ఞానిక ప్రదర్శనను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పిల్లలు ఇదే పాఠశాలలో చదువుకొని , ఒక ఉన్నతమైన స్థానాన్ని చేరుకొని, మళ్లీ తాము చదువుకున్న స్కూలు కు ముఖ్య అతిథులుగా వచ్చి, ఆదర్శంగా నిలవడం చాలా గర్వ కారణమన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి అమరేందర్ రెడ్డి , ట్రస్మా జిల్లా కార్యదర్శి గాదె రవీందర్ రెడ్డి, ట్రస్మా పట్టణ అధ్యక్షులు శ్రీపతి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు లావూరి రవినాయక్, ముదిరెడ్డి నర్సిరెడ్డి, మిషన్ భగీరథకు చెందిన ఉప కార్యనిర్వహక ఇంజినీర్ మహమ్మద్ ముజాహిదీన్ అన్వర్ పాఠశాల డైరెక్టర్ జీన్సీ జయరాజన్ హాజరయ్యారు.. ఈ ప్రదర్శన లో చిన్నారులు వివిధ రకాల మొక్కలు, వ్యవసాయ క్షేత్రాలు, , అగ్నిపర్వతం, వాటర్ ప్యూరిఫికేశన్, గణిత పజిల్స్, మ్యాజిక్ విత్ కెమికల్స్, వీట్‌స్టోన్ బ్రిడ్జి, వ్యాక్యూమ్ క్లీనర్, యాంటి స్లీప్ అలారమ్, హ్యూమన్ ఫాలోయింగ్ రోబోట్, బ్లూ టూత్ కాంటాక్ట్ కార్, రాడార్, ఆటోమేటిక్ వాటర్ సెన్సేషన్, ఆప్టికల్ అవాయిడింగ్ రోబోట్ వీలర్, సోలార్ ప్యానెల్, మొబైల్ కంటాక్టింగ్ కార్, డ్యాం , పవర్ జనరేషన్ , మంకీ గన్, రైన్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టం, హైడ్రాలిక్ ప్రెషర్ ప్రాజెక్ట్, లావా లాంప్ ప్రయోగం,బ్లడ్ టెస్ట్ , గ్రూపుల పద్ధతి, డ్రిప్ ఇరిగేషన్, కార్బన్ ప్యూరిఫికేశన్, ఆహార కల్తీ, వివిధ ప్రముఖుల కళా చిత్రాలు, సోలార్ సిస్టం, చంద్రయాన్ లతో పాటు వివిధ రకాల మొక్కలతో నర్సరీని ప్రదర్శించారు. తదనంతరం పాఠశాల యాజమాన్యం అతిథులను శాలువాతో సత్కరించి, జ్ఞాపికలను అందించారు. పాఠశాల పూర్వ విద్యార్థులు డా. ఇంజం హర్షవర్ధన్ రెడ్డి, ఛార్టర్డ్ అకౌంటెంట్ వినోద్ ఖన్నా పోలీస్ కానిస్టేబుల్ ఎం.డి. గౌస్ పాషా కూడా పాఠశాల ప్రిన్సిపాల్ కె. కె. జయరాజన్, హెడ్ మాస్టర్ . సుజయ్ కుమార్ టి. ఎం. పాఠశాల డైరెక్టర్ జిన్సి జయరాజన్, పాఠశాల ఐ . ఐ టి. విభాగాధిపతి యరగాని ప్రసాద్‌లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శుక్రవారం | మార్చి 14, 2025 | www.navatelangana.com

తాగునీటి బోరుకు మరమ్మతులు చేయాలి



నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

మండలంలోని ఏపూరు గ్రామంలో సీపీఐ(ఎం) పోరు బాట కార్యక్రమం లో బాగంగా గురువారం కాలిపోయి న మోటర్ ను సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అవిరె అప్పయ్య పరిశీలించారు. గ్రామంలో వడ్డెర బజారు లో ఉన్న మోటారు కలిపోయి చాలా రోజులవుతుంది. పట్టించుకున్న నాథుడే లేడు. ఏ బజారు లో చూసిన మురికి కాలువలు ను శుభ్రం చేయక దుర్వాసన వెదజల్లుతూ...సాయంత్రం ఐతే దోమలు వస్తున్నాయి . గ్రామంలో వెంటనే బోరు మరమ్మతులు చేయించి కాలువలు శుభ్రం చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు సానబోయిన ఉపేందర్ ,ఎరుకల నాగరాజు, శాఖ కార్యదర్శి వరికుప్పల మహేష్, కుంబం మల్లయ్య , అవిరె సాయి, నవీల లింగయ్య, మధుసూదన్ పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇండ్లు ,స్థలాలు ఇవ్వాలి

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



అర్హులైన పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు మేకనబోయిన సైదమ్మ కోరారు. గురువారం పట్టణంలోని పదో వార్డు పిల్లలమర్రిలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో 30 లక్షల కుటుంబాలు సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పెన్షన్లు, మహాలక్ష్మి పథకం 2500 ,పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం తక్షణమే ప్రజా సమస్యల పరిష్కరించకుంటే ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చింతలచెరువు పద్మ, తీగల ఎల్లమ్మ, శీలం భాగ్యమ్మ ,మంజుల ,సుజాత, ఎంకమ్మ పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇంకో తడిస్తే బాగుండేది...

- చివరి తడి కోసం రైతుల తండ్లాట
- వేల ఎకరాల్లో ఎండిపోతున్న పంటలు
- చేతికొచ్చే పరిస్థితి లేక పశువులకు మేతగా వరి పొలాలు
- శ్రీరాంసాగర్ నీళ్లు ఇవ్వాలని రైతుల వేడుకోలు

నవతెలంగాణ-చివ్వెంల

ఎస్సారెస్పీ కాల్వ నీళ్ల వస్తాయని గంపెడాశతో రైతులు వరి పొలం వేల ఎకరాల్లో సాగు చేశారు. ఒక్క తడి పెట్టి పంట కోసుకునే దశలో నీళ్ల లేక నానా అవస్థలు పడుతున్నారు. ఆరుగాలం కష్టపడి వేల పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంట కండ్ల ముందే ఎండిపోతుంటే రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. దశాబ్దకాలం క్రితం రైతులు అనుభవించిన కష్టాలు ఇప్పుడు మళ్లీ కన్నీరు పెట్టిస్తున్నాయి... వేసవి ముదరక ముందే పంటలు ఎండిపోతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటిపోయి బావుల్లో నీరు లేక కాలువల్లో నీళ్ల రాక.. పొలాలు నెర్రెలు బారుతున్నాయి. బంగారం లాంటి పంటలతో మురిసి పోవాల్సిన ఇండ్లు నేడు పశువులకు మేతగా మారుతున్నాయి. జిల్లాల్లోని ప్రతి మండలంలో ఇదే పరిస్థితి కనిపిస్తోంది.

ఒక్క తడి ఇస్తే పొలాలు కోసుకోవచ్చు

గతంలో యాసంగి పంటకు నీళ్ల వదిలారు. కాబట్టి ఈ సారి కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్ల ఇస్తామని చెప్పడంతో తప్పకుండా వస్తాయన్న ధీమాతో చాలా మంది రైతులు పెద్ద మొత్తంలో వరి సాగు చేశారు. ఇతర ఆరుతడి పంటలు కూడా వేశారు. కానీ సరిగ్గా వరి కోత దశకు వచ్చిన సమయంలో నీళ్లకు ఇబ్బందులు ఎదురయ్యాయి. వరి ధాన్యం నాణ్యంగా తాలు లేకుండా ఉండాలంటే ఈ సమయంలోనే నీరు సరిగా అందించాలి. లేకపోతే గింజ బరువు లేకపోవడం, తాలు ఎక్కువగా ఉండటం వంటి సమస్యలు వస్తాయి. రైతు కష్టమంతా కూడా బూడిదలో పోసిన పన్నీరులా మారుతుంది. కానీ జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు మాత్రం ఈ విషయాన్ని గుర్తించడం లేదు. రైతులకు అత్యంత ముఖ్యమైన సమయంలో సాగు నీరు ఇవ్వకుండా తిప్పలు పెడుతున్నారు. దీంతో ఎక్కడికక్కడ పంటలు అక్కడ ఎండిపోతున్నాయి. ఇప్పటికే వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. నీరు లేక పొలాలు నెర్రెలు బారాయి. అయినా అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లడం లేదు. కాల్వ ద్వారా వచ్చే నీటిని రైతులకు సకాలంలో నీరు అందించడం లేదు.



కంకి దశలో మాడిపోతున్న వరి

వరి పొలాలు పొట్ట, కంకి దశలో ఉండడంతో నీళ్ల లేక ఎండలకు మాడిపోతున్నాయి. గింజ వచ్చిన సమయంలో కండ్ల ముందే ఎండిపోతుంటే రైతులు చేసేదేమీ లేక పశువులకు వదిలి పెడుతున్నారు. ఎస్సారెస్పీ కాల్వ ద్వారా చివరి తడి అందించి పంటను కాపాడుకుందాం అంటే కాలువలో చుక్కనీరు రావడం లేదు. బావులలో చుక్క నీరు లేక అడుగంటిపోయాయి. బోర్లు అసలుకే పోయడం లేదు.

ఒక్క తడి ఇస్తే పొలం కోస్తాము
బానోత్ జగ్రు, బద్య తండా



7 ఎకరాల్లో వరి సాగు చేశాను. ఇప్పుడు మొత్తం పోయింది. ఒక తడి ఇస్తే పొలం కోసుకుంటాము. కౌలుకు చేసింది కూడా చేతికి రాకుండా పోయింది. పశువులు తాగడానికి కూడా నీళ్ల దొరకడం లేదు. కేసీఆర్ ఉన్నప్పుడు కాలం మంచిగైంది. కాంగ్రెస్ వచ్చి మొత్తం ఆగం చేసింది. రైతు భరోసా, రుణమాఫీ అందరికి ఇయ్యక ముంచింది. ఇప్పుడు నీళ్లియ్యక ఇట్ల ముంచుతున్నది.

కండ్ల ముందే పొలం ఎండిపోతుంది
గుగులోతు భారతి, పిల్లల జెగ్గు తండా



కాల్వల్లో నీళ్ల రావడం లేదు. బోరు వేస్తే అందులోనూ నీళ్ల పడలేదు. మూడు ఎకరాలు కౌలు తీసుకున్నాను. నా సొంతం 5 మొత్తం 8 ఎకరాల్లో సాగు చేస్తే కంకి వచ్చిన దశలో నీళ్ల లేక పొలం ఎండిపోతుంది. కౌలు ఎకరాకు 14 వేలు. మూడు ఎకరాలకు కలిపి 42 వేలు కట్టమని భూ యజమాని అడుగుతున్నాడు. పెట్టుబడి 2 లక్షలు అయింది. పంట మొత్తం పోయాక ఇప్పుడు ఎక్కడ తెచ్చి కట్టాలి.

ఇంత ఇబ్బంది ఎన్నడూ రాలేదు
బానోత్ లింగా నాయక్, బద్య తండా



ఇంత నీటికి ఇబ్బంది ఈ మధ్యకాలంలో ఎప్పుడూ చూడలేదు. నీటి కొరత చాలా తీవ్రంగా ఉంది. వ్యవసాయానికి ఇబ్బందిగా ఉంది. ఊరిలో కూడా వారానికి 3 సార్లు నీళ్ల ఇస్తున్నారు. ఇలాగైతే మేమెలా బతకాలి. మాకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలి.

27 ఎకరాలు కౌలుకు తీసుకున్నా... 12 ఎకరాలు ఎండిపోయింది
బానోత్ మోహన్, యువ రైతు



తిమ్మాపురం శివారులో 27 ఎకరాలు కౌలుకు తీసుకున్న. దాంట్లో 20 ఎకరాలు వరి సాగు చేశాను. మిగతా పత్తి, మిరప తోట వేసిన. బోర్లు పోయడం లేదు. 12 ఎకరాల పొలం పొట్ట దశకు వచ్చి ఎండిపోయినది. 8 ఎకరాలు ప్రస్తుతం వరుస తడి పెట్టి పారిస్తున్నాను. ఎకరాకు రూ. 15 వేలు కట్టాలి. పంట చేతికి రాకుండా ఇలా పోతే భూ యజమానికి ఎం చెప్పి సాగు చేయాల్నో అర్థం కావట్లే. చదువు మానేసి వ్యవసాయం చేస్తే ఇప్పుడు దాదాపు రూ. 8 లక్షలు అప్పు అయినది. ఇప్పుడు నాకు ఆత్మహత్య చేసుకోవడమే మిలిగింది.

భూగర్భ జల వనరులను పెంచడానికి చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

భూగర్భ జల వనరులను పెంచడానికి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో భూగర్భ జల కేంద్ర బోర్డు మీరు పారుదల వనరులు నదుల అభివృద్ధి గంగాపూర్ జీవన విభాగం జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భూగర్భ జల అభివృద్ధి, నిర్వహణ విధానాలపై టియర్ శిక్షణా టీఎలకు, టీసీలకు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూగర్భ జల కేంద్ర బోర్డు, ప్రాంతీయ సంచాలకులు జి కృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూగర్భ జలవనరులను పెంచడానికి వాన నీటిని సంరక్షించడానికి ఇంకుడుగుంటలు, చెక్ డ్యాములు, రీఛార్జి స్ట్రక్చర్స్ కట్టాలని, నరేగా కింద వాటర్ రీఛార్జ్ స్ట్రక్చర్లు, సోపీట్లు, ఇంకుడు గుంటలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లాలో కృష్ణ, మూసీ నదుల ప్రవాహాలు ఉన్నప్పటికీ అలాగే ఎస్ ఎస్ పి, ఎస్ ఆర్ ఎస్ పి ల ద్వారా సాగునీరు, త్రాగునీరు లభ్యత ఉన్న గాని గ్రౌండ్ వాటర్ చాలా మండలాలలో తగ్గిపోతుందని కలెక్టర్ ఆన్నారు. కృత్రిమ వనరుల ద్వారా వచ్చిన నీటిని వొడిసిపట్టి భూగర్భ జలాలు పెంచేందుకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని కొన్ని మండలాలలో భూపోలలో మార్పులు,బండల వల్ల నీరు భూమిలో ఇంకడడం లేదని, అలాంటి చోట ప్రత్యేక చొరవ చూపి రీఛార్జి స్ట్రక్చర్స్ కట్టాలని, వీలైన చోట్ల చెక్ డ్యాములు నిర్మించాలని తెలిపారు. భూగర్భ జల సంరక్షణ నిర్వహణ యొక్క ప్రాముఖ్యత ను తెలియజేస్తూ సూర్యాపేట జిల్లాలో సిజిడబ్ల్యూబి(సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు) ద్వారా పూర్తి చేయబడిన మ్యాపింగ్ పనులను కలెక్టర్ ప్రసంశించారు. అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ వాల్టా చట్టాన్ని అందరూ అమలు పరచాలని అధికారులకు సూచించారు. అనంతరం సీనియర్ సైంటిస్టులు డాక్టర్ ఎస్ ఎస్ విటల్, టి రాజబాబు సూర్యాపేట జిల్లా ఆక్విఫర్ మ్యాపింగ్ మరియు నిర్వహణ ప్రణాళికలు, కృత్రిమ రీఛార్జ్ సాంకేతికలు, నీటి సంరక్షణ అనే అంశాలపై సాంకేతిక ప్రదర్శనలు ద్వారా వివరించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ వివి అప్పారావు, జిల్లా భూగర్భ జల అధికారి బాలు , భూగర్భ జలబోర్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యారంగాన్ని విస్మరించిన ప్రభుత్వం

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ
- ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని, విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేయడంలో గత ప్రభుత్వ వైఖరినే ఈ ప్రభుత్వం కూడా అవలంబిస్తుందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ విమర్శించారు. విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులు కేటాయించి అభివృద్ధి పరచాలని, పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక కల్నల్ సంతోష్ బాబు విగ్రహం దగ్గర రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఏడాది విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపుల్లో అన్యాయం జరుగుతుందన్నారు. గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టించిందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే విద్యారంగాన్ని అభివృద్ధి పరుస్తాం సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన మాటను అధికారంలోకి వచ్చి15 నెలలు అవుతున్న అమలు చేయడం లేదన్నారు. పెండింగ్స్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు ఫీజురీయింబర్స్‌మెంట్ వేలాది కోట్ల రూపాయలు ఉన్నాయని వాటిని విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఒకవైపు కళాశాల యాజమాన్యాలు ఫీజుల పేరుతో విద్యార్థులను వేధిస్తున్నారని తెలిపారు. గురుకులాలు సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు అద్దె భవనాలల్లో కాలం వెళ్లదీస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిధులను పెంచి విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అక్కినపల్లి వినయ్, దీపక్,నాని, వీరబాబు, అజయ్ గోపి, మేఘన, నవ్య ,జ్యోతి, కావ్య తదితరులు పాల్గొన్నారు.

వరలక్ష్మీ సేవలు మరువలేని



నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రానికి చెందిన సీపీఐ(ఎం) సానుభూతి పరురాలు అలుగూరి వరలక్ష్మీ పార్టీకి అందించిన సేవలు మరువలేనివని పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా అన్నారు. గురువారం మునగాలలో వరలక్ష్మీ దశదిన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరలక్ష్మీ కుటుంబం నాటి నుంచి నేటి వరకు కమ్యూనిస్టు పార్టీకి అంకితమై పనిచేశారని గుర్తుచేశారు. ఎన్నో నిర్బంధాలను అధిగమించి పార్టీ కోసం త్యాగం చేశారని చెప్పారు. అనేక కష్టనష్టాలకు గురై స్వంత ఆస్తులను పొగొట్టుకున్నారని గుర్తు చేశారు.పేదలకు దాన ధర్మాలతో పాటు పార్టీ కి అన్ని వేళ్ళలో అండగా నిలిచారని కొనియాడారు. అంతకు ముందు వరలక్ష్మీ చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవరం వెంకటరెడ్డి, పార్టీ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మహిళా సంఘం నాయకురాలు వుప్పుల పిచ్చమ్మ, వరలక్ష్మీ కుమారులు అలుగూరి వీర నారాయణ, అలుగూరి హరినాద్ బాబు, అలుగూరి గిరిబాబు పాల్గొన్నారు.

వేసవిలో జాగ్రత్తలు పాటించాలి


నవతెలంగాణ-మునగాల

వేసవికాలంలో ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలని మునగాల వైద్యాధికారి రవీందర్ సూచించారు. గురువారం తాహసీల్దారు కార్యాలయంలో వేసవిలో వడదెబ్బకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై మండల స్థాయి అధికారుల టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేసవిలో ఎండల తీవ్ర ఎక్కువగా ఉండే అ వకాశం వుందన్నారు. ప్రజలు ఉదయం11 గంటల లోపు సాయంత్రం 4 గంటల తరువాతనే పనులకూ వెళ్ళాలని సూచించారు. చెమట పట్టక పోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణకు పుట్టడం, మగతగా ఉండడం, పిట్ రావడం, పాక్షికంగా అపస్మారక స్థితిలోకి వెళ్ళడం వడదెబ్బ లక్షణాలుగా తెలిపారు. గ్రామాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో వుంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునగాల తహసీల్దారు వలిగొండ ఆంజనేయులు, మండల అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్, సబ్ ఇన్స్పెక్టర్ గోపాల్ రెడ్డి, మునగాల పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, రేపాల ఆరోగ్య విస్తరణ అధికారి బి భాస్కర్ రా జు,సూపర్ వై జర్స్ శ్రీనివాసులు, జయమ్మ,హెల్త్ అసిస్టెంట్ కృష్ణ పాల్గొన్నారు.

గరిడేపల్లి : వేసవికాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వడదెబ్బ పట్ల జాగ్రత్తలు వహించాలని మండల వైద్యాధికారి డాక్టర్ బి నరేష్ కోరారు. వేసవికాలంలో ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై మండల టాస్క్‌ఫోర్స్ సమావేశం మండల స్పెషల్ ఆఫీసర్ శ్యాంసుందర్ ప్రసాద్ అధ్యక్షతన గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి నరేష్ మాట్లాడుతూ వేసవికాలంలో ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతుందని దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. ప్రతి గ్రామంలో గ్రామపంచాయతీ, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, పోస్ట్ ఆఫీస్, ఫీల్డ్ అసిస్టెంట్లు, రేషన్ డీలర్, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో తహసీల్దార్ బండ కవిత, ఎంపీడీవో సరోజ, సిహెచ్ఓ నరసింహ, ఎంఎల్ హెచ్ పి అశోక్, ఐ సి డి ఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

సుల్తాన్పూర్ తండా రహదారిని బీటీగా మార్చాలి

నవతెలంగాణ-మఠంపల్లి



భీమ్లా తండా నుండి సుల్తాన్పూర్ తండా వరకు మంజూరైన రహదారిని వెంటనే బీటీగా మార్చాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్ అన్నారు. గురువారం మండలంలోని భీమ్లా తండాలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రోడ్డు మంజూరు చేసి సంవత్సరం దాటుతున్నా ఇంతవరకు రోడ్డు పూర్తి చేయలేదన్నారు. 540 సర్వే నెంబర్ లో సాగులో ఉన్న ఉన్న అర్హులైన రైతులకు పట్టాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమాల్లో భూక్య కెసిఆర్, పి శీను, పి రవి, పి సైదులు, పి గోరియా, బి హరిజు, బి.నరసింహ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)నాయకుల ముందస్తు అరెస్టులకు ఖండన



నవతెలంగాణ-తిరుమలగిరి

సీపీఐ(ఎం) నాయకులకు ఎలాంటి సమాచారం లేకుండా ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడాన్ని ఆ పార్టీ సీనియర్ నాయకులు కడెం లింగయ్య తీవ్రంగా ఖండించారు. గురువారం తిరుమలగిరి మండలంలో పోలీసులు ఆ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం ప్రభుత్వ పిరికిపంద చర్యగా భావిస్తున్నామని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకపోవడం శోచనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కడారి లింగయ్య, చిత్తలూరి సోమయ్య, లక్ష్మి ,శీను, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : ప్రభుత్వం చేస్తున్న అక్రమ అరెస్టులను ఖండించాలని సంయుక్త కిషన్ మోర్చా నాయకులు కందాల శంకర్ రెడ్డి అన్నారు గురువారం అరెస్టు అనంతరం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరా పార్కులో జరిగే ధర్నాకు వెళ్తున్న సమయంలో రైతు సంఘాల నాయకులను ఇంటికొచ్చి అరెస్టు చేయడం ప్రజాస్వామ్య కమని అన్నారు..జిల్లా సహకార సంఘంలో ప్రైవేటు పెట్టుబడులను ఉపసంహరించుకోవాలని స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలని రైతులకు కనీసం మద్దతు ధరల చట్టాన్ని చేయాలని మూడు కార్మిక చట్టాలను వ్యతిరేకించాలని అని అన్నారు. విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బత్తుల తిరుమలేష్ బాలగాని మహేష్ పాల్గొన్నారు.

మద్దిరాల : రైతుల సమస్యలపై సంయుక్త కిసాన్ మోర్చపిలుపుమేరకు చలో హైదరాబాద్ కార్యక్రమం వాయిదా పడినప్పటికీ సీపీఐ(ఎం) నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చెయ్యడం సరైనది కాదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోలోజు సైదులు అన్నారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతుల ప్రధాన సమస్యలు రెండు లక్షల రుణమాఫీ కాక మరియు వానకాలం పండించిన సన్నధాన్యానికి బోనస్ ప్రకటించిన ఇప్పటివరకు రైతులకు సన్నధాన్యానికి బోనస్ అందక రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాలో ఇప్పటివరకు జమ కాక రైతులు గ్రామాల్లో ఉన్నటువంటి మినీ బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారన్నారు. చలో హైదరాబాద్ కార్యక్రమంకు అనుమతి ఇవ్వకుండా అక్రమ అరెస్టులు చేయడం ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనమన్నారు. అరెస్టు అయిన వారిలో మండల కమిటీ సభ్యులు కల్లెపల్లి భాస్కర్,దీకొండ ఉపేందర్, కన్నె వీరన్న,పాతూరి వీరా రెడ్డి,ఊబ్బని వీరయ్య తదితరులు ఉన్నారు.

మోతే : రైతాంగానికిమద్దతు ధరల చట్టం చేయాలని స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలని ఎండిపోయిన పంట లకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గురువారం హైదరాబాదు లోని ఇందిరా పార్కు వద్దా జరిగే ధర్నాకు వెళ్తున్న సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెళ్లి సైదులు నాయకులు చర్లపల్లి మల్లయ్యను దోసపాటి శ్రీను స్వరాజ్యములు పోలీసులు అరెస్టు చేసి వ్యక్తిగత పూచి పై విడుదల చేశారు.

తుంగతుర్తి : రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం కు వ్యతిరేకంగా కిసాన్ సంయుక్త మోర్చా చేపట్టిన ధర్నాకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేదని తెలియజేయడంతో ధర్నాను బందు చేసుకున్న సిపిఎం పార్టీ రైతు సంఘం నాయకులను అక్రమ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లోకి తీసుకుపోవడం సరైన విధానం కాదని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాసు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ హైదరాబాదులో చేపట్టబోయే ధర్నాకు అనుమతి లేదని రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన తర్వాత ధర్నాను విరమించుకోవడం జరిగింది అయినా రైతు నాయకులను సిపిఎం నాయకులను ఉదయం అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో తీసుకుపోవడం ఈ ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన అన్నారు. వివిధ మండలాలలో ప్రజాస్వామిక వాదులను కమ్యూనిస్టు నాయకులను ప్రజా సమస్యల మీద నిలదీస్తే ఎప్పటికప్పుడు అణిచివేయాలనే ధోరణి ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని దీనికి తగిన మూల్యం చెల్లించక తప్పదని వారన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రైతు ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు అంచనా వేసి వారి సమస్యల పట్ల సానుకూలతో ఉండాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని అన్నారు . అరెస్టు అయిన వారిలో రైతు సంఘం జిల్లా నాయకుడు పల్లా సుదర్శన్ మరియు ఉప్పుల సోమయ్య ఎల్లయ్య మల్లయ్య తదితరులు ఉన్నారు.

సూర్యాపేట : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) ఆధ్వర్యంలో గురువారం హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి రద్దు చేయడం అన్యాయమని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేయం) జిల్లా కన్వీనర్లు మల్లు నాగార్జున రెడ్డి, మాండారి డేవిడ్ కుమార్, వరికుప్పల వెంకన్న, మట్టిపల్లి సైదులు, నల్లెడ మాధవరెడ్డి, నారబోయిన వెంకట్ యాదవ్ లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా అన్ని మండలా లో ఎస్కేయంలో భాగస్వామ్య సంఘాల నేతలను మోతే, సూర్యాపేట, పెన్ పహాడ్, నూతనకల్, మద్దిరాల, తిరుమలగిరి, నేరేడుచర్ల, తుంగతుర్తి మండలాలలో పోలీసులు అక్రమ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.ఎండిపోయిన పొలాలను గుర్తించి ఎకరాకు 30 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సన్నధాన్యానికి కింటాకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసి, రైతు భరోసా అందించాలని కోరారు.

మంత్రి సహకారంతో గ్రామాలభివృద్ధి

నవతెలంగాణ-పాలకీడు

రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నిమా నాయక్ అన్నారు. గురువారం శూన్య పహాడ్ గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఆయన స్థానికులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బీక్యా,గ్రామ పార్టీ అధ్యక్షుడు కేస్య,గ్రామ పెద్ద కాపు భీమా నాయక్,మాజీ ఉప సర్పంచ్ లు రామవత్ భంగ్య, చీనా మరియు సపవత్ రాము,సీనియర్ నాయకులు బొడ్కా ,అబ్రహం, వశ్య మురళీ శ్రీరాములు,శ్రీను,జాను, బాలు మీట్యా, సర్మాన్ రవి,సైదులు,మోహన్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు



నవ తెలంగాణ -పెన్ పహాడ్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో చేసిన వాగ్దానాలను గాలికి వదిలి వేసి కబుర్లు చెప్పుకుంటూ కాల యాపన చేయడం వల్ల గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోప్రజా సమస్యలు కుప్పలు తెప్పలుగా పేరుక పోయాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వేంకటేశ్వర్లు తెలిపారు.గురువారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకుల ఉదాసీన వైఖరి వల్లనే ఎసంగి వేసిన వరి పొలాలు శ్రీరామ్ సాగర్ ఆయకట్టు పరిధిలో ఉన్న గ్రామాలకు సరైన పద్ధతిలో సమయానికి నీరు విడుదల చేయక పోవడం తో వేలాది ఎకరాల్లో వరి పొలాలు నిలువునా ఎండి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణా లో అధికారములో వచ్చిన కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయటం లో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.గ్రామాల్లో పరిపాలన స్తంభించిందని, స్థానిక సంస్థలకు ఎన్నికలు సరైన సమయం లో నిర్వహించక పోవడం తో నిధులు లేక మౌలిక సదుపాయాలు కూడా కలిపించలేక పోవడం వల్ల సమస్యలు పేరుకు పోతున్నాయని వాపోయారు..ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 17,18 తేదిల్లో మండల తహశీల్దార్ కార్యాలయం ముందు సామూహిక దీక్షలు ,26న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాలు చేయటం జరుగుతుందని నెమ్మాది తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, జిల్లా కమిటి సభ్యులు వీరబోయిన రవి, ఇరుగు రమేష్, నెమ్మాది పీరయ్య పాల్గొన్నారు

పొంచి ఉన్న ప్రమాదం ?



నవతెలంగాణ-కోదాడటౌన్

సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా అసలే పంట పొలాలకు నీరు అంధక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎస్సారెస్పీ నీరందక పంట పొలాలు ఎండిపోయి మునగాల మండలం నేలమర్రి గ్రామంలో వేసిన పంట పొలంలో ద్విచక్ర వాహనాలను నడిపిస్తూ ప్రభుత్వంపై తమ నిరసనను తీవ్రంగా వ్యక్తపరుస్తున్నారు. కొన్నిచోట్ల కొంత మేర నీరు అందుతున్న నీటి ప్రవాహానికి కాలవకట్లు తెగుతున్నాయి. గతంలో ఒకసారి నడిగూడెం మండలం కాగితరామచంద్రపురం పరిధిలో సాగర్ కాలువ కట్టతెగడంతో సుమారు 20 రోజులకు పైగా రైతులు నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు దీంతో చాలా మేరకు పంట పొలాలు ఎండిపోయాయి. తిరిగి మరల నడిగూడెం మండలం రత్నవరం గ్రామ సమీపంలో 14వ నెంబర్ కాలువ దగ్గర అర కిలోమీటర్ వరకు కాలవ నీరు తో కాలువ కట్ట పొంగిపొర్లుతుంది. దీంతో గండి పడే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మళ్లీ గండి పడి తే మాత్రం పూడ్చేందుకు ఎక్కువ సమయం పడుతుందని ఈలోపు చేతికి వచ్చిన పంటలు కూడా పూర్తిగా ఎండిపోతాయని తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి నీటి వేగాన్ని తగ్గించాలని, తగ్గించడంతో గండి పడకుండా ఉంటుందని పేర్కొంటున్నారు.

ఏకరూప దుస్తుల కుట్టు యంత్ర శిక్షణా కార్యక్రమం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని మండల సమాఖ్య కార్యాలయంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని 6 మండలాల సమభావన సంఘాల సభ్యుల నుండి 6గురు సభ్యుల చొప్పున ఎంపిక చేసి ఏకరూప దుస్తుల కుట్టు యంత్రం శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వారికి డీఆర్‌డీఓ సూర్యాపేట ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ మండల సమాఖ్య కార్యాలయంలో ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఏకరూప దుస్తుల కుట్టు యంత్రం శిక్షణ 3రోజులపాటు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు డీపీఎం, సిహెచ్ స్వరూపరాణి, ఏపిఎం, పరిమళ రాణి సిసి, నవ్య, శిక్షకులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శుక్రవారం | మార్చి 14, 2025 | www.navatelangana.com

జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు

శుభాకాంక్షలు తెలిపిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, రాష్ట్రకమిటి సభ్యులు, ఎమ్మెల్యే, కలెక్టర్


నవతెలంగాణ-భువనగిరి

హోలీ పండుగను పురస్కరించుకొని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి సంవత్సరం పాల్గొన మాసంలో పౌర్ణమి రోజున వచ్చే హెూలీ పండుగ వసంత రుతువుకు స్వాగతం పలుకుతుందని, స్నేహభావంతో పోలిని జరుపుకోవాలన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ హనుమంత రావు జిల్లా ప్రజలకు హెూళీ వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హెూళీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో హెూళీ వేడుక జరుపుకోవాలని అభిలషించారు. సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయబద్ధంగా హెూళీ నిర్వహించుకోవాలని హితవు పలికారు. రసాయన రంగులతో కాకుండా సహజ సిద్ధంగా తయారయ్యే రంగులతో హోలీ పండుగను జరుపుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ విజ్ఞప్తి చేశారు. అలాగే సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

సింధూర వర్ణ సోయగం

నవతెలంగాణ-తుర్కపల్లి

వేసవి కాలం వచ్చిందంటే చాలు మెదుగ చెట్టు తన పూలతో ప్రకృతికే సరికొత్త అందానిస్తాయి. రోడ్లకు ఇరువైపులా దారి పొడవునా వివిధ రకాల చెట్లు వేసవిలో ఆకులు రాలుతుంటే మోదుగ చెట్టు మాత్రం సింధూర వర్ణ పువ్వుల సోయగంతో ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటాయి. ఒక్కో పుష్పం ఒక్కో విధంగా శంఖం' కలశం వివిధ రూపాలతో కనువిందు చేయటం ప్రత్యేకం. వేడి నీటిలో మోదుగ పూలను వేయడం ద్వారా ఎరపు రంగులోకి మారడంతో గ్రామాల్లో సంప్రదాయంగా హెూలీ పండగను జరుపుకొంటారు.



రోజుకో మడి పోతుండే !

- అడుగంటుతున్న భూగర్భ జలాలు
- ఆగి.. ఆగి పోస్తున్న బోర్లు
- ఆవిరౌతున్న రైతుల ఆశలు
- పశువుల మేతగా మారుతున్న పంట చేలు



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

ఆగి ఆగి పోస్తున్న బోర్ల వల్ల రోజుకో మడి చొప్పున ఎండిపోతుంటే ఏం చేయాలో అర్థం కావడం లేదని మండలంలోని శేరిగూడెం గ్రామానికి చెందిన రైతు రాచకొండ రాములు, సాగు చేసిన పంట ఎండే కౌలు ఎట్లా కట్టాలనీ మండల కేంద్రానికి చెందిన నూకం గాలయ్యా అనే కౌలు రైతు, ట్యాంకర్ల ద్వారా నీళ్ల కొని పోసుడాయే ఎండుతదో పండుతదో ననీ కొండ సత్తయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఏ రైతును కదలిచ్చినా పొలం ఎండుతుందనే మాట తప్ప మరో మాట చెప్పడం లేదు. అధైర్యపడకండి మేమున్నామని ధైర్యం చెప్పడంలో పాలకులు విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎట్లాంటి సాగునీటి వనరులు లేని ఈ ప్రాంతంలో వేసవి ఎండల తీవ్రతకు భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. మూడు ఏండ్లుగా ఈ ప్రాంతంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల వల్ల చెరువు కుంటల్లోకి చుక్కనీరు చేరలేదు. ఇప్పటికే మండలంలోని నారాయణపురం, శేరిగూడెం, పుట్టపాక, చిమీర్యాల, మహ్మదాబా, జనగాం, వాయిల్లపల్లి, చిల్లాపురం, గుజ్జ, పలు గిరిజన తండాల్లో వరి చేలు ఎండి పోతున్నాయి. మండలంలో సుమారుగా 1800 ఎకరాల్లో వరి సాగు చేయగా వేసవి ఆరంభంలోనే 70 శాతం వరి చేలు ఎండి పోయాయి.అరక ఎద్దులకు తాగు సాగునీరు దొరకని పరిస్థితి నెలకొంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న 17 మండలాలను చూసినట్లయితే నారాయణపురం మండలంలోనే అత్యధికంగా 22.09 మీటర్లకు నీటిమట్టం పడిపోయిందనీ అధికారుల లెక్కలు చెబుతున్నాయి. రాబోయే రెండో నెలల్లో తీవ్రస్థాయిలో నీటిమట్టలు పడిపోయే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. నారాయణపురం మండలంలో 2023 లో 6.69 మీటర్ల లోతులో ఉన్న భూగర్భ జలాలు 2024లో 10.81 పడిపోయాయి. 2025లో ప్రస్తుతం 23.09 మీటర్ల పాతాళానికి వెళ్లాయి. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడు -12.28 మీటర్ల లోతుకు వెళ్లాయి. ప్రాంతంలో ఎలాంటి సాగునీటి వనరు లేకపోవడమే భూగర్భ జలాలు అడుగంటి పోతున్నట్లు రైతులు ఆవేదన చెందుతున్నారు.ఎండిపోయిన వరి చేల కు ఎకరాకు రూ.50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.



రోజుకో మడి చొప్పున ఎండిపోతుంది: రాచకొండ రాములు, రైతు-శేరిగూడెం



మూడు ఎకరాలు నాటేసిన రూ.80 వేలు ఖర్చయింది.మొదట్లో పైపునిండా పోసిన బోరు ఆగాగి పోస్తుంది.రోజుకో మడి చొప్పున ఎండిపోతుంది.ఎండిన వరి చేనును ఎకరాకు రూ.5వేల చొప్పున గొర్రెల మేతకు అమ్మిన. దున్నకం ఖర్చు వెళ్లలేదు.తిండికి బియ్యం ఎట్లా తెచ్చుకోవాలో అర్థం కావడం లేదు.

కౌలు డబ్బులు కట్టేదెట్లా: నూకం గాలయ్య-కౌలు రైతు



6 ఎకరాలు మామిడి తోట సంవత్సరానికి రూ.80 వేలకు కౌలుకు తీసుకున్న. బోర్లు అడుగంటి గంటకోసారి బిందెడు నీళ్ల పోస్తున్నాయి. దీంతో సాగుచేసిన వరి ఎండిపోయింది. మామిడి పిందెలు రాలిపోతున్నాయి. కౌలు డబ్బులు కట్టేదట కుటుంబాన్ని పోసేది ఎట్లా అర్థం కావడం లేదు. ప్రభుత్వమే ఆదుకోవాలి.



10 ట్యాంకర్ల నీళ్లు పోసినా.. ఎండుతనే ఉంది: కొండ సత్తయ్య

రూ.40 వేలు ఖర్చుపెట్టి ఎకరం నర పొలం నాటేసిన. బోరు ఆగి ఆగి పోస్తుండడంతో నీళ్ల వెనకపట్టు కావద్దని ట్యాంకర్‌కు రూ.1000 చొప్పున ఇప్పటికి పది ట్యాంకర్ల నీళ్లు పోసిన. అయినా ఎండిపోతూనే ఉంది. ఏం చేయాలో అర్థం కావడం లేదు.

రైతు భరోసా ఇచ్చి ఆదుకోవాలి: ఏపూరి సతీష్



ఎండిపోయిన వరి రైతులందరికి ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు విడుదల చేసి ఆదుకోవాలి.లేకుంటే రైతులు ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆత్మహత్య చేసుకునే ప్రమాదం ఉంది.వేరే నిధులు ఇవ్వాలని కోరుతలేం రైతులకు ఇవ్వాల్సిన భరోసా డబ్బులే అందజేయాలి.

సకాలంలో పన్నులు చెల్లించాలి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మున్సిపాలిటీలో ఇంటి, ఇతర పన్నులు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని , పేరు మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ తెలిపారు. పాలక సంఘంలో గురువారం ఇంటి పనుల స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.పన్నులు బకాయి దారులు ఎవరైతే ఉన్నారో, ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్, మేనేజర్ వార్డులలో తిరుగుతూ ప్రజలకు ఇంటి పన్నుల చెల్లింపుపై అవగాహన అవగాహన కల్పించారు. పన్ను వసూళ్లలో భాగంగా ఆరో వార్డులో ఇంటి పన్నులు వసూళ్ల పర్యవేక్షణ చేశారు. పన్నులు సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధి సహకరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ బి జగన్ మోహన్, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

ఎండిన పంటల పరిశీలన

నవతెలంగాణ-తుర్కపల్లి



మండల పరిధిలోని గందమల్ల గ్రామం చెక్కలగేడెంలో ఎండిపోయిన పంటచేలను బీజేపీ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్, రాష్ట నాయకులు పడాల శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తలాపున గంగ పరుతున్నా.. గ్రామంలో వరిచేలు ఎడిపోవటం కాంగ్రెస్ చేతగానితనమే అన్నారు. రైతులకు పంటనష్టపరిహారం ఇవ్వని పక్షంలో గందమల్ల గ్రామస్థులతో కలసి ఆలేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పక్కీర్ రాజేందర్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు గుర్రం ప్రవీణ్ రెడ్డి, అచ్చయ్య, రచ్చ శ్రీనివాస్, మండల అధ్యక్షులు శత్రు నాయక్, జిల్లా నాయకులు మేకల శ్రీనివాస్, కొక్కొండ లక్ష్మీనారాయణ,ఆకుల రమేష్, ఆకుల సైదులు,జక్కుల వెంకటేష్, చాలమయ్య, బీనారం కనకయ్య,బొల్లా నర్సింహులు, బీనారం, నర్సింహులు, గోపి, భాస్కర్, నవీన్, రాందాస్, మోహన్, నరేందర్ పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 17,18 వార్డుల్లో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఆ వార్డుల ప్రజలు గురువారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయించి సమస్య పరిష్కరిస్తానని కమిషనర్ వార్డు ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డుల ప్రజలు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కాసోజు యాదయ్యచారి, పబ్బు రవీందర్‌గౌడ్, కొండె నర్సింహా, మెట్టు రామచంద్రారెడ్డి, పబ్బు వినోద్‌గౌడ్, వజ్రమ్మ, నవ్య, మాధవి, జ్యోతి, సరిత పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-భువనగిరి

శాసనమండలి ఎన్నికలో సీపీఐ నుండి ఏకగ్రీవంగా ఎన్నికైన నల్గొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యంను యాదాద్రి భువనగిరి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం హైదరాబాద్‌లో సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి నివాసంలో నెల్లికంటి సత్యంను కలిశారు. ఈ సందర్భంగా సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శులు యానాలా దామోదర్ రెడ్డి, బోలగాని సత్యనారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు ఊజ్జిని రత్నాకర్ రావు, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, చేడే చంద్రయ్య, బచ్చనగోని గాలయ్య ఉప్పల ముత్యాలు, బోడ సుదర్శన్, కుసుమని హరిచంద్ర, ఎండీ ఇమ్రాన్, చౌటుప్పల్ నారాయణపురం మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, భాస్కర్, సంజీవ, అంజయ్య పాల్గొన్నారు.

ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పరిసర మండలాలతో కలిపి రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ఆలేరు రెవిన్యూ డివిజన్ సాధారణ పోరాట కమిటీ కన్వీనర్ పసుపునూర్ వీరేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఆర్యవైశ్య భవన్ వద్ద రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ఆలేరు శాసనసభ్యులు రెవెన్యూ డివిజన్ అంశం ప్రస్తావించకపోవడం విచారకరమన్నారు. ఆలేరు పేరుకే అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం కాగా, అన్ని రంగాలలో విద్యారంగం ,వైద్యరంగం, పరిశ్రమ సంఘం వ్యాపార రంగం అన్ని రంగాలలో పూర్తిగా వెనుకబడిపోయినదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రెవిన్యూ డివిజన్ ప్రకటించాలని, దేనియెడల భవిష్యత్తు పోరాట కార్యాచరణ ఉధృతం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం, కోకో కన్వీనర్ చెక్క వెంకటేష్, మొరిగాడి చంద్రశేఖర్, సమరసింహారెడ్డి, పద్మ సుదర్శన్ ,కమిటీ ఉప్పలయ్య, ఎండి కుర్షి పాషా, ఎలుగల కుమారస్వామి, మంచన మల్లేశం ,సముద్రాల సత్యం, బాంబే రవి ,బేతి కృష్ణ హరి, కామిటికారి అశోక్ ,నెమిలి అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు చేతికర్రలు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని హనుమాన్ ఫౌండేషన్ ఛైర్మన్ కొండూరు ధర్మేందర్‌గౌడ్ 28వ జన్మదినం సందర్భంగా గురువారం 5వ వార్డుకు చెందిన 80 మంది వృద్ధులకు చేతికర్రలు, 150 మంది వితంతువులకు నిత్యావసర సరుకులను పంపిణీచేశారు. అనంతరం చలివేంద్రాన్ని ఏర్పాటుచేశారు. ప్రజలు ధర్మేందర్‌గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండూరు వెంకటయ్యగౌడ్, ఉబ్బు వెంకటయ్య, కేతరాజు అచ్చయ్య, రావుల స్వామి, బత్తుల లింగస్వామి, బాలగోని వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు.



ఉత్తమ అంగన్వాడీ టీచర్‌కు సత్కారం

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని నమిల అంగన్వాడి టీచర్ గిరెడ్డి పద్మను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ అంగన్వాడి టీచర్‌గా ఎంపిక చేయగా బుధవారం అదనపు జిల్లా కలెక్టర్ గంగాధర్ చేతుల మీదుగా సత్కారం పొందారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో గిరెడ్డి పద్మను శాలువాతో సత్కరించి, ప్రశంసా పత్రంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గంగాధర్, పిడి నరసింహారావు, సిడిపిఓ స్వరాజ్యం, సూపర్వైజర్ రమణ, తోటి అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

గుర్రపుడెక్క ఆకు తొలగింపు

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని సంగెం నుండి గోకారంలోని రామసముద్రం చెరువులోకి వచ్చే కాలువలో పేరుకుపోయిన గుర్రపుడెక్క ఆకును చౌటుప్పల్‌లోని దివీస్ ల్యాబరేటరీ వారి సౌజన్యంతో రూ.5 లక్షల వ్యయంతో గుట్టపుడెక్క ఆకు తొలగింపు, కాలువలో పూడికతీత పనులను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కీసరి రాం రెడ్డి, బద్దం సంజీవరెడ్డి, సత్యనారాయణ, తుర్కపెల్లి సురేందర్, సురేష్, నర్సింహా, దివీస్ ప్రతినిధులు గోపి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విరామమెరుగని విప్లవ వీరుడు విక్రమ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

విప్లవ వీరుడు కామ్రేడ్ విక్రమ్ అన్న, అలియాస్ సత్తిరెడ్డి అని, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు పంగ అంజయ్య అన్నారు. ఆలేరు మండల కేంద్రంలోని గురువారం సీపీఐ(ఎంఎల్), ఎన్‌డిఆర్ కార్యాలయంలో పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ మందడి సత్తిరెడ్డి(విక్రమ్)32వ వర్ధంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి వి బాలమల్లేష్ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి, పీఓడబ్ల్యు రాష్ట్ర కన్వీనర్ పి వరలక్ష్మి, రాష్ట్ర నాయకులు సుభాషిని, జిల్లానాయకులు అనిత, సరిత, స్వరూప, అంజమ్మ, రాజయ్య, స్వామి, మల్లేష్, నాగరాజు, రాజు, రవి, సునిల్ పాల్గొన్నారు.

ఫొటో స్టూడియోలో చోరీ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో వసుంధర ల్యాబ్, ఫొటో స్టూడియోలో అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు షాపులోకి చొరబడి ఒక కెమెరా, ఒక ఫ్లాష్, 1,500 రూపాయలను దోచుకెళ్ళినట్లు షాప్ యజమాని చింతల గణేస్ గుర్రువారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. బుధవారం రాత్రి 9 గంటల సమయంలో షాపు మూసివేసి ఇంటికి వెళ్లి ఉదయం వెళ్లి చూడగా షాప్ తాళాలు పగలగొట్టి దోచుకున్నట్టు గుర్తించినట్టు తెలిపారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని వెలువర్తిలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో మంజూరైన రూ.15 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్లకు గురువారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉక్కుర్తి స్వామి, బత్తెపు అంజయ్య, ఎడవెల్లి యాదగిరి, చేగూరి ఎల్లయ్య, బూడిద భిక్షమయ్య, పిట్టల గణేష్, గంజి అశోక్, దుద్దు రమేష్, చెవ్వ చిన్న వెంకటేశం, గంగదారి చంద్రయ్య, బూడిద స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉదయం పెద్దమనుషులు.. రాత్రిపూట దొంగలు !

నవతెలంగాణ-రాజపేట

మండల పరిధిలోని రేణిగుంట, బేగంపేట గ్రామాల వాగు నుండి అక్రమంగా ఇసుక తరలింపు మాఫియా ఉదయం పెద్దమనుషులుగాను రాత్రిపూట దొంగలుగాను చలామణి అవుతున్నారు. వివిధ పార్టీలను అడ్డం పెట్టుకొని అడ్డగోలు ఇసుక రవాణా ఇతర మండలాలు ఇతర జిల్లాలకు నిరంతరం చేస్తూనే ఉన్నారు. అటు పోలీసులు ఎటు రెవెన్యూ అధికారుల కల్లుగప్పి, మాయమాటలు చెప్పి లక్షలు గడిస్తున్నారు. వాగులో నీరు ప్రవహిస్తున్నప్పటికీ అవేవీ వారికి అడ్డు కావడం లేదు. జెసిబి సాయంతో ఇసుకను ప్రత్యేక దారులు వేసుకొని, అడ్డు వచ్చిన వారెవరైనా వారిని బెదిరించి ఇసుక అక్రమ వ్యాపారం కొనసాగిస్తూనే ఉన్నారు. కొందరు పెద్దమనుషులుగా చెప్పుకుంటూ ఇసుక రవాణా కోసం ప్రత్యేకంగా ట్రాక్టర్లను కొనుగోలు చేశారు. అక్రమ ఇసుక వ్యాపారంపై ప్రశ్నించిన వారిని, విమర్శించిన వారిని కొందరు వ్యక్తులు బెదిరించడం, చంపేస్తానని హెచ్చరించడం వరకు వారి నిర్వాకం వెళ్ళింది. అవసరమైతే సన్న ఇసుకను కూడా జాలి పట్టి రూ.7 వేలకు ట్రాక్టర్ చొప్పున డెలివరీ చేస్తున్నారు. మామూలు ఇసుక రూ.4 వేలు వసూలు చేస్తూ అక్రమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగిస్తున్నారు. రైతులు అఖిలపక్ష నాయకులు ప్రజలు ఎన్ని ఫిర్యాదులు చేసినప్పటికీ అక్రమ ఇసుక రవాణా ఆగడం లేదు. జిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్‌లో



రైతులు అఖిలపక్ష నాయకులందరూ కలసి రేణిగుంట బేగంపేట వాగు నుండి అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకోవాలని కోరుతూ లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. వాగు పక్కన ఉన్న వ్యవసాయ బావులు సైతం నీరు లేక ఎండిపోవడంతో, వంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదనతో తెలిపారు. కొందరు రైతులు మురికి నీటిని పంట పొలాలకు తరలించి పంటలను రక్షించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు వివరించారు. కొందరు దొంగల వల్లే రైతుల ప్రజలు నష్టపోతున్నట్లు, భవిష్యత్తులో మరిన్ని కష్టాలు ఎదురయ్యే పరిస్థితులు ఉన్నాయని అఖిలపక్ష నాయకులు వివరించారు. అక్రమ ఇసుక రవాణాపై గ్రామ కార్యదర్శులకు మండల ప్రత్యేక అధికారులకు పోలీసులకు రెవెన్యూ మైన్స్ అధికారులకు కూడా ఫిర్యాదులు చేసినట్లు చెప్పారు.

కాల్వపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

బస్వాపురం ప్రాజెక్టు నుండి ముత్తిరెడ్డిగూడెం రైతుల పొలాల మధ్యన నుండి వెళ్లిన కాలువ దాటి రైతులు, వృత్తిదారులు తమ పొలాల దగ్గరికి పోవడానికి తక్షణం బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, పల్లెర్ల అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ(ఎం) పోరుబాటలో భాగంగా భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెంలో ప్రజా సమస్యలను తెలుసుకున్న అనంతరం బస్వాపురం ప్రాజెక్టు నుండి ముత్తిరెడ్డిగూడెం మీదిగ వెళ్లే కాల్వ దగ్గర బ్రిడ్జి నిర్మాణం చేయాలని రైతులతో కలిసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ, అంజయ్య మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణం జరిగి, కాలువల ద్వారా నీరు వస్తే బీడుబడ్డ ఈ ప్రాంతమంతా సాగులోకి వచ్చి సస్యశ్యామలమవుతుందని, అందరికీ ఉపాధి దొరుకుతుందని అడ్డికి పావు షేర్ లెక్క లక్షల విలువ చేసే భూమిని కాల్వకు రైతులు భూములను ఇచ్చారని అన్నారు. కానీ భూమి తీసుకోని కాలువ తీసిన అధికారులు, రాజకీయ నాయకులు కాలువ అవతల ఉన్న భూముల దగ్గరికి రైతులు, వృత్తిదారులు ఏ విధంగా వెళ్తారనే సోయి లేకుండా కాలువను తవ్వారని విమర్శించారు. కాలువ అవతలి భాగంలో వందలాది ఎకరాల భూములు ఉన్నాయని, అనేకమంది పాడి రైతులు, గొర్ల కాపర్లు, మత్స్య కార్మికులు కాలువ అవతలి భాగంలో ఉన్నారని మరి వారందరూ ఎట్లా కాలువ దాటుతారని ప్రశ్నించారు. ఇప్పటికే పలుమార్లు సిపిఎం ఆధ్వర్యంలో రైతాంగము పోరాటం చేస్తే ఇదిగో బ్రిడ్జి అదిగో బ్రిడ్జి నిర్మాణం చేస్తామని చెప్పి కాలువలో పైపులు వేసి మట్టి పోశారని అన్నారు. పైపులు వేస్తే పరిష్కారం కాదని దీర్ఘకాలికంగా ఈ ప్రాంత రైతాంగానికి ప్రజలకు ఉపయోగపడడానికి తక్షణం బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోతే పెద్ద ఎత్తున ప్రజలను రైతాంగాన్ని వృత్తిదారులను సమీకరించి ఆందోళన పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని వాళ్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, గ్రామ రైతులు గజ్జి ఐలయ్య, గజ్జి కుమార్, కూకుట్ల రమేష్, కన్నెమోయిన నర్సింహ, గజ్జి లింగం, కూకుట్ల మంగమ్మ, దినేష్ లు పాల్గొన్నారు.

హోలీ.. హోలీలరంగ హోలీ

- చలికాలానికి వీడ్కోలు.. వసంత రుతువుకు స్వాగతం పలికే పండుగ
- రసాయనరంగులతో జాగ్రత్త అంటున్న నిపుణులు



నవతెలంగాణ-భువనగిరి

ప్రతి సంవత్సరం పాల్గుణ మాసంలో పౌర్ణమి రోజున హోలీ పండుగ వస్తుంది. ఈ పౌర్ణమి ముందు రోజు కాముని దహనం చేస్తారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా యాదాద్రి భువనగిరి జిల్లా కామునికాంత అనే వార్డులో రెండు రోజుల ముందు కాముని దహనం చేస్తారు. ఈ హెూలీ పండుగ చలికాలానికి వీడుకోలు చెప్పి వసంత రుతువుకు స్వాగతాన్ని పలుకుతుంది ఈ సమయంలో పంట పొలాలు కొత్త పంటలతో నిండిపోతాయి ప్రజలు ఒకరిపై ఒకరు రంగులో పువ్వులు చల్లుకోవడం వల్ల స్నేహ బంధాలు ప్రేమ సౌభాగ్యాలు పెరుగుతాయని నమ్మకం.

ప్రకృతి రంగుల స్థానంలోకి రసాయన రంగులు..

గతంలో సహజసిద్ధంగా హెూలీ రంగులు అంటే మోదుగు పూలతో, తంగేడు పువ్వులతో తయారు చేసేవారు. ముగ్గుల్లో వినియోగించి రంగులను నీటిలో కలుపుకొని చల్లుకునేవారు. కానీ.. క్రమంగా ఈ పరిస్థితి మారిపోయింది. విషపూరిత రసాయనాలతో తయారైన రంగులు మార్కెట్లో విచ్చలవిడిగా లభిస్తున్నాయి.

హెూలీ పండుగ ఆనందం నింపాలేగానీ.. విషాదం మిగల్చకూడదు. ఇలా జరగొద్దంటే.. సింథటిక్ రంగులను ఉపయోగించకూడదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ రంగుల తయారీలో రాగి, సిలికా, సీసం, ఆర్సెనిక్ వంటి అనేక విషపూరిత రసాయనాలు ఉపయోగిస్తారు. మైకా, గాజు కణికలు, ఆస్బెస్టాస్ వంటి కొన్ని పదార్థాలను యూజ్ చేస్తారు. కాబట్టి.. వీటిని వాడకపోవడమే మంచిదని సూచిస్తున్నారు.హెూలీ సింథటిక్ రంగుల కారణంగా.. చర్మం, కన్ను, శ్వాసనాళాలు ఎక్కువగా ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంటుందంటున్నారు. ముఖ్యంగా కళ్ల విషయంలో చాలా జాగ్రత్త అవసరమని నేత్ర వైద్యులు డాక్టర్ అరోరా సూచిస్తున్నారు. ఎందుకంటే.. ఈ కలర్స్ వల్ల నేత్రాలకు ఎక్కువ గాయాలు అయ్యే ఛాన్స్ ఉందంటున్నారు. కొన్నిసార్లు చూపు కోల్పోయే ప్రమాదమూ ఉందంటున్నారు. ఈ రంగులు కంటిలోకి పోయిన కారణంగా ముగ్గురు వ్యక్తులు దృష్టి కోల్పోయారని తేలింది.

జాగ్రత్తలు తప్పనిసరి..

ఒకవేళ సింథటిక్ రంగులు వాడితే.. తప్పకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ అరోరా సూచిస్తున్నారు. ముఖం మీద నేరుగా రంగులు చల్లడం చేయకూడదంటున్నారు. దీనివల్ల కంట్లోకి పోయి ఛాన్స్ ఉంటుంది. కళ్లల్లో రంగు పడితే నులమకూడదు. అలా చేస్తే.. కంటి పొరల్లో రాపిడి జరిగి కార్నియా దెబ్బతినే ఛాన్స్ ఉంటుందని చెబుతున్నారు. కంటిలో రంగు పడితే వెంటనే చేతులు కడుక్కొని, స్వచ్ఛమైన నీళ్లు తీసుకొని అందులో కళ్లను ముంచి.. సున్నితంగా కదిలించే ప్రయత్నం చేయాలని సూచిస్తున్నారు. కంట్లోకి నీళ్లు కొట్టడం, చేతి రుమాలు, టిష్యూ ఉపయోగించి కంటిలో చిక్కుకున్న నలుసు తొలగించే ప్రయత్నం కూడా చేయకూడదంటున్నారు. అది పరిస్థితిని మరింత తీవ్రం చేస్తుందని హెచ్చరిస్తున్నారు. కళ్లను శుభ్రపరిచినప్పటికీ సమస్య అలాగే ఉంటే.. వెంటనే కంటి వైద్యుడిని సంప్రదించడం మంచిదని సూచిస్తున్నారు. వైద్యుల సూచనలు లేకుండా ఐడ్రాప్స్ వంటివి ఏవీ వాడకూడదని చెబుతున్నారు.

హోలీ రంగులలో ఉండే రసాయనాలు, భార లోహాలకు గురికావడం వల్ల చర్మ అలర్జీలు తలెత్తుతాయంటున్నారు. కాంటాక్ట్ డెర్మటైటిస్ వంటి సింథటిక్ రంగులను ఉపయోగించడం వల్ల.. వివిధ చర్మ అలర్జీలు వచ్చే అవకాశం ఉంటుందంటున్నారు. హెూలీ ఆడిన తర్వాత.. చర్మంపై ఎరుపు, దురద, దద్దుర్లు వంటి లక్షణాలు కనిపిస్తే తగిన వైద్య సంరక్షణ అవసరమని సూచిస్తున్నారు. సింథటిక్ హెూలీ రంగుల వల్ల శ్వాస సంబంధిత రోగాలు వచ్చే అవకాశం కూడా ఉందంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఆస్తమా, బ్రోన్కైటిస్ లేదా సిఒపిడి వంటి శ్వాసకోశ పరిస్థితులతో బాధపడుతున్న వ్యక్తులు ఈ రంగులకు దూరంగా ఉండడం మంచిదని సూచిస్తున్నారు. సింథటిక్ రసాయనాలకు గురైతే.. గురక, దగ్గు, శ్లేష్మం ఉత్పత్తి పెరగడం వంటి ఇబ్బందులు వస్తాయని హెచ్చరిస్తున్నారు. సాధ్యమైనంత వరకు నేచురల్ రంగులనే వినియోగించాలని సూచిస్తున్నారు.

4
నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం మార్చి 14, 2025 www.navatelangana.com



కైరళి పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని బంగారుగడ్డలో గల కైరవల్లి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు గా చక్కగా వ్యవహరించారు.కేదార్ కాలేశ్వర్, ఎం ఈ ఓ విహారిక, కరస్పాండెంట్ బి.మనోజ్, డి ఈ ఓ అమతుల్ మస్రత్, కలెక్టర్ నాగ శాన్వి, విద్యాశాఖ మంత్రి హాజిరా తబసుముగా వారి విధులను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ షేక్ అహ్మద్ ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి ఆయేషా మాట్లాడుతూ చదువుతో పాటూ విద్యార్థికి అవసరమైన ఇతర కార్యక్రమాలు కూడా అంతే ప్రాముఖ్యత ఇచ్చి వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీస్తామన్నారు. తమ దగ్గర చదివిన విద్యార్థిని ఇటీవల ప్రకటించిన గ్రూప్ - 1 పరీక్ష లో సెలెక్ట్ అయిన సందర్భంగా జువేరియాకు అభినందనలు తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేష్, రేణుక, రేష్మ, ఉమారాణి, విజయలక్ష్మి, ఝాన్సీ, ప్రణీత, రహీమున్నిసా, మానస, సభిహ అఫ్రీన్, రేష్మ, ఉమా, నవీన, చంద్రకళ, అన్నమ్మ సత్తెమ్మ, మైమూనా పాల్గొన్నారు.

సీసీరోడ్ల పనులు ప్రారంభం



నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో గురువారం సీసీ రోడ్ల పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రామచంద్రపురం మాజీ సర్పంచ్ మండల్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. సీసీరోడ్లు నిర్మించాలని టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ దృష్టికి తీసుకెళ్లారు. అతను వెంటనే స్పందించి ఉపాధిహామీల నిధుల నుండి పది లక్షల రూపాయలు రామచంద్రపురం గ్రామానికి మంజూరు చేయించారని తెలిపారు. కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డికి గ్రామ మాజీ సర్పంచ్ మండల్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కుంభం వెంకన్న, మాజీ ఎంపీటీసీ ఉప్పుల లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ బొడ్డు మల్లయ్య, సిపిఎం గ్రామ కార్యదర్శి మారం చంద్రారెడ్డి, బండి కరుణాకర్ రెడ్డి, గుండ గాని లింగయ్య, గుండ గాని బిక్షం, మండల్ రెడ్డి కుశలివ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రణయ్ హత్యతో ఎవరికి న్యాయం..?



ఫైల్ ఫొటో..

- హత్య కేసు ఒక అనుభూతి
- సాంకేతిక టెక్నాలజీతోనే కేసు ఛేదన
- నిందితులకు శిక్ష పడడంలో ఆధారాలే కీలకం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసు, వెలువడిన తీర్పు ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. మమకారం... అహంకారానికి మధ్య జరిగిన ఈ ఘర్షణలో పలువురు కుటుంబాలు చిన్నాభిన్నామయ్యాయి. కుల దురహంకార హత్య కుటుంబాల్లో చీకటిని నింపింది. ఈ కేసు సభ్య సమాజానికి ఒక దిశానిర్దేశమని భవిష్యత్తుల్లో కుల దురహంకార హత్యలు అడ్డుకునేందుకు ఈ తీర్పు ఉపయోగపడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో కేసు విచారణపై నవతెలంగాణ ప్రత్యేక కథనం....

అసలేం జరిగింది...

మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త తిరునగరు మారుతిరావు గారాలపట్టి ఏకైక కూతురు అమృతవర్షిణి స్థానిక ప్రైవేట్ పాఠశాలలో పదవ తరగతి వరకు విద్యనభ్యసించింది. అదే పాఠశాలలో చదివే సహా విద్యార్థి పట్టణంలోని ముత్తిరెడ్డికుంట కాలనీకి చెందిన పెరుమాళ్ల ప్రణయ్‌తో 9వ తరగతిలోనే ప్రేమలో పడింది. అప్పటి నుంచి కొన్నాళ్ల పాటు ప్రేమించుకొని వారు పెద్దలను ఎదురించి 2018 జనవరి 30న హైద్రాబాద్‌లో వివాహం చేసుకున్నారు. ఆ తరువాత ప్రణయ్ కుటుంబసభ్యులు నవ దంపతులను ఇంట్లో ఉంచుకోగా మిర్యాలగూడలోనే రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఇదంతా తమ కళ్లెదుటనే జరుగుతుండడంతో సహించలేని అమృతవర్షిణి తండ్రి మారుతీరావు ప్రణయ్‌ను హత్య చేయాలనే కుట్ర పన్ని సుపారి గ్యాంగ్‌ను ఆశ్రయించాడు. రూ.కోటి సుపారి మాట్లాడుకోని అందులో రూ.15లక్షలు ఇచ్చి 2018 సెప్టెంబర్ 14న హత్య చేయించాడు. అందులో మారుతీరావుతోపాటు మరో ఏడుగురు మొత్తం 8మందిని నిందితులుగా గుర్తించి పోలీసులు జైలుకు పంపగా ఆ తరువాత జరిగిన పరిణామాల్లో కేసులు,జైలు, పీడీయాక్ట్‌తో మనోవేధనకు గురైన మారుతీరావు 2020 మార్చి 1న హైద్రాబాద్‌లో ఆర్యసమాజ్‌లో ఆత్మహత్య చేసుకున్నాడు. ఆరు సంవత్సరాల సుదీర్ఘ విచారణ తరువాత మార్చి 10, 2025న హత్య చేసిన సుభాష్‌శర్మకు ఉరిశిక్ష, మిగిలిన ఆరుగిరికి జీవత ఖైదు విధిస్తున్నట్లు రెండవ అదనపు జిల్లా జడ్జి, ఎస్సీ, ఎస్టీ కోర్టు జడ్జి రోజారమణి తీర్పునిచ్చారు. ఈ తీర్పు కూడా దేశవ్యాప్తంగా సంచలనం రేగింది.

-కీలకంగా మారిన పోలీసుల విచారణ...

కేసు చేధించడం, నిందితులకు శిక్ష పడడంలో పోలీసుల విచారణ కీలకంగా మారింది. హత్య జరిగిన నాటి నుంచి చార్జ్‌షీట్ దాఖలు చేయడం, ప్రధాన నిందితుడికి బెయిల్ రాకుండా చేయడం, అన్ని ఆధారాలతో రిపోర్ట్‌లు కోర్టుకు సమర్పించడం, పాయింట్‌పాయింట్, పిన్ టు పిన్ ఆధారాలు అందించి నిందితులకు శిక్ష పడేలా చేశారు. అప్పటి ఎస్పీ ఏవీ.రంగనాథ్ పర్యవేక్షణలో కేసు విచారణ అధికారి అప్పటి డీఎస్పీ శ్రీనివాస్, సీఐ ధనుంజయ్‌గౌడ్, ఇద్దరు ఎస్‌ఐలు సుధీర్‌కుమార్, నాగరాజులతోపాటు మరికొంత మంది సిబ్బంది కీలకంగా వ్యవహరించి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నాలుగు రోజుల్లో నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకోని రిమాండ్‌కు పంపగా 9నెలల పాటు సుదీర్ఘ విచారణ చేసి 1626 పేజీల చార్జ్‌షీట్‌ను దాఖలు చేసి కోర్టుకు సమర్పించారు. ఇందులో 102 మంది సాక్ష్యులను గుర్తించి అందులో 76మంది సాక్ష్యులను విచారించారు. గూగుల్ సర్వీసెస్, ఐపీడీఆర్, ఫోరెన్సిక్‌సైన్స్ వంటి సాంకేతిక టెక్నాలజిని విస్తృతంగా ఉపయోగించడంతో కేసు త్వరితగతిన కొలిక్కివచ్చింది. నల్లగొండ, తాడేరు, బీహార్‌లలో నిందుతులు ఉన్నారన్న సమాచారం మేరకు టెక్నాలజిని ఉపయోగించి పోలీసులు నిందితులను పట్టుకున్నారు. ఈ హత్యకు మారుతీరావు కరుగట్టిన నేరస్థుడు అస్గర్ ను సంప్రదించగా అతని ద్వారా బారికి ఈ డీల్ అప్పగించాడు. బారి కి జైల్లో పరిచయమైన సుభాష్‌శర్మను హత్య చేయాలని అప్పగించగా కొన్ని రోజుల పాటు మిర్యాలగూడలో సుభాష్‌శర్మ, అస్గర్ అలీలు మకాం వేసి రెక్కి నిర్వహించారు. హత్య జరిగిన రోజు జ్యోతి ఆసుపత్రికి వచ్చిన ప్రణయ్ తల్లి , ప్రణయ్, అమృత చెకప్ చేయించుకోని తిరిగి వెళ్లే క్రమంలో సుభాష్‌శర్మ తన వెంట దాచుకున్న కత్తితో ఆసుపత్రి ఎదుట దాడి చేసి చంపాడు. ఆ సమయంలో ఆటోలో వచ్చిన అస్గర్ బయట ఉండగా నిజామ్ జ్యోతి ఆసుపత్రిలో ఉన్నాడు. సంఘటన జరిగిన వెంటనే మారుతీరావు సమకూర్చిన స్కూటీపై సాగర్‌రోడ్డుపై హైద్రాబాద్‌కు పరారయ్యారు. ఆ సంఘటన జరిగిన రోజు సీసీ ఫుటేజీ రికార్డ్ కావడంతో ఆ ఫుటేజీ



ఫైల్ ఫొటో..

ఆధారంగా నేరస్తుడైన అస్గర్ ను. నిజామ్‌లను గుర్తు పట్టారు. వారిని అదుపులోకి తీసుకోని విచారించగా బీహార్‌కు పరారైన సుభాష్‌శర్మ కోసం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా అక్కడికి చేరుకోని పట్టుకోని కోర్టులో రిమాండ్ చేశారు. నిందితులు చాకచాక్యంగా అమాయకుల అడ్రస్‌ల ద్వారా సిమ్‌లను తీసుకోని వాట్సాప్ కాల్స్‌ను వాడడం, ఎక్కడా దొరకకుండా జాగ్రత్త పడడంతో ఇదే క్రమంలో పోలీసులు చాకచాక్యంగా వ్యవహరించి టెక్నాలజిని వాడి నిందితులను పట్టుకున్నారు.

- ఈ కేసు ప్రతి ఒక్కరికి కనువిప్పు...

ఈ కేసు ప్రతి ఒక్కరికి కనువిప్పు కలిగేలా ఉంది. కులాంతర వివాహం చేసుకున్న అమృత, ప్రణయ్‌ల కుటుంబాలు సర్వం కోల్పోగా హత్యలో పాలుపంచుకున్న నిందితుల కుటుంబాలు కూడా క్షోభను అనుభవిస్తున్నారు. అమృత తన భర్తను కోల్పోగా బాలస్వామి తన కొడుకును, మారుతీరావు తనకు బిడ్డ లేదనే వేదనతో ఆత్మహత్య చేసుకోని ఆ కుటుంబం చిన్నాభిన్నమైంది. ఇందులో మూడు కుటుంబాలకు తీరని అన్యాయం జరిగింది. అదేవిధంగా ఈ హత్యలో పాలుపంచుకున్న సుభాష్‌శర్మకు ఉరి శిక్ష పడడంతో ఆ కుటుంబానికి కూడా తీరని శోకం. అదేవిధంగా జీవత ఖైదు పడిన అస్గర్ అలీ, బారి, కరీం, శ్రవణ్‌కుమార్, శివ, నిజామ్‌ల కుటుంబాలు కూడా వీదినపడ్డాయి. ఈ హత్యలో ఏ ఒక్కరికి కూడా న్యాయం జరగలేదు. ఈ హత్య భవిష్యత్తులో ప్రతి ఒక్కరికి కనువిప్పు కలగాలని, కుల దురహంకార హత్యలు ఆగాలని నవతెలంగాణ కోరుకుంటుంది.

- ఈకేసు నాకెంతో అనుభవం... ధనుంజయ్‌గౌడ్ (సీఐ)..

ఈ కేసు చేధించడంలో ఎంతో అనుభవాన్ని నేర్పింది. కేసు చేధించి నిందితులకు శిక్ష పడేలా చేసినందుకు సంతోషంగా ఉన్నప్పటికీ ఓ చిన్న తప్పు వల్ల ఏ కుటుంబానికి న్యాయం జరగలేదనే భావన ఉంది. అమృత, బాలస్వామి, నిందితుల కుటుంబాలు కూడా వీదిన పడ్డాయి. నేరం చేస్తే శిక్ష పడుతుందని చెప్పడానికి ఈ కేసు తీర్పు ఉదాంతం.

ఎల్‌ఆర్‌ఎస్ 25 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

- సమీక్ష సమావేశంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వ ప్రకటించిన ఎల్‌ఆర్‌ఎస్ పై 25శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ మిర్యాలగూడ మున్సిపాలిటీ పర్సనల్ ఇన్చార్జి జై శ్రీనివాస్ కోరారు గురువారం మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2020లో ఎల్‌ఆర్‌ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఫీజులో 25% రాయితీ ఇస్తున్నట్టు తెలిపారు దరఖాస్తు దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మిర్యాలగూడ మున్సిపాలిలో 27 కోట్ల రూపాయలు వాస్తు పనులు బకాయి ఉందని ఇప్పటివరకు ఏడు కోట్లు మాత్రమే వసూలు చేశారని తెలిపారు ఆస్తిపన్ను వసూలు వేగవంతం చేయాలని ఈ నెలాఖరులోగా ఆస్తి పన్ను మొత్తాన్ని వసూలు చేయాలని సూచించారు రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మంచినీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ అమీత్, కమిషనర్ ఎండి యూసుఫ్, టిపిఎస్ సోమయ్య, అంజయ్య, ఆర్ఓ జ్ఞానేశ్వరి పాల్గొన్నారు

పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

- ఐఎన్‌టీయుసీ డివిజన్ అధ్యక్షులు లగ్గోని వెంకటేశ్‌గౌడ్

నవతెలంగాణ-చౌటుప్పల్

స్థానిక పరిశ్రమల్లో స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఐఎన్‌టీయుసీ చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు లగ్గోని వెంకటేశ్‌గౌడ్ డిమాండ్‌చేశారు. గురువారం పట్టణకేంద్రంలో ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక పరిశ్రమల్లో స్థానికేతరులకు అవకాశం కల్పిస్తున్నారని ఆరోపించారు. స్థానిక గ్రామాల ప్రజలు కాలుష్యం బారిన పడి అనేక అనారోగ్యాలకు గురవుతున్నారని తెలిపారు. పంటలు పండడం లేదని, అనేక జీవరాశులు చనిపోతున్నాయని తెలిపారు. కల్లు, భూగర్భ జలాలు కలుషితమై కల్లుగీత కార్మికులు, రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మండలంలోని ప్రజలు, యువత పరిశ్రమలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు లందగిరి భీమయ్య, బాతరాజు నాగయ్య, శివశంకర్, పిట్టల శ్రీను, మలిగె యాదగిరి, ఎమ్‌డి.రఫిక్‌సోని, టి.లింగస్వామిగౌడ్ పాల్గొన్నారు.

మాతృశ్రీలో విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాల ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు తృతీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని స్థానిక జయశ్రీ గార్డెన్స్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ఎం.సుమ జ్యోతిప్రజ్వలన చేసి మాట్లాడారు. విద్యార్థులు తమలోని జ్ఞానాన్ని వెలికితీస్తూ లక్ష్య సాధన వైపు అడుగులు వేస్తూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.మహేందర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇటుక బట్టీలకు అక్రమంగా మట్టి తరలింపు



నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని నమిల గ్రామ పరిధిలోని చెరువు నుండి ఇటుక బట్టిలకు అక్రమంగా మట్టి తరలి వెళ్తుందని చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. బుధవారం చెరువులోని ప్రదేశాన్ని నమిల గ్రామ పెద్దలు, రైతులు మాజీ ఎంపీటీసీ మేక రాజిరెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్, మాయ కోటి రాజు, పండుగ పెద్దలు, నీళ శేఖర్, మార్కశివకుమార్ బృందం సందర్శించారు. అక్రమంగా మట్టి తరలింపు గత కొన్ని రోజులుగా సాగుతున్నట్లు వారు చెప్పారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గ్రీన్ గ్రోవ్ పాఠశాల స్పోర్ట్స్ మీట్

- ముగింపు కార్యక్రమాన్ని హాజరైన డీఎస్పీ శివరాంరెడ్డి



నవతెలంగాన-చిట్యాల

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాల లో స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి నల్గొండ డీఎస్పీ కే శివరాం రెడ్డి, చిట్యాల ఎంఆఓ సైదా నాయక్, చిట్యాల ఎస్ఐ ఎన్ ధర్మ, ముఖ్య అతిథులుగా హాజరై వివిధ క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని ,విద్యార్థులు వివిధ వేషధారణలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు .స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిఎస్పి శివరామిరెడ్డి మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు క్రీడలు చాలా ముఖ్యమని చదువు వల్ల విజ్ఞానం పెరిగితే క్రీడల వల్ల సమాజంపై అవగాహన కలుగుతుందని , క్రీడల వలన శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, ఆటల వల్ల క్రీడా విభాగంలో ఉన్నత ఉద్యోగాలు పొందవచ్చు అని తెలియజేశారు. ప్రస్తుతం విద్యార్థులు మొబైల్ ఫోన్ కు అలవాటు పడి అనారోగ్యం పాలవుతున్నారని విద్యార్థులకు ఏమైనా ఫోన్‌తో అవసరం ఉంటే తల్లిదండ్రులు దగ్గర ఉండి చదివించాలని కోరారు. అంతేకాకుండా సైబర్ నెరగాల నుండి అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి ఓటీపి షేర్ చేయకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, పోత్కునూరి మధుసూదన్, పాఠశాల ఎ ఓ పోల గోవర్ధన్,, రాము, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

ప్రజలకు మంత్రి హోలీ శుభాకాంక్షలు

నవ తెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రంగుల పండగ హెూలీని పురస్కరించుకొని నల్గొండ ప్రజలకు శుభాకాంక్షలు గురువారం ఒక ప్రకటనలో రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. తెలియజేశారుప్రజలందరి జీవితాల్లో హెూలీ పండగ సంతోషం, సంబరమనే సప్తవర్ణాలతో నిండిన ఇంద్రధనస్సు రంగులు పులుముకోవాలని.. ప్రజలందరి జీవితాలు పాడిపంటలు, ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.హెూలీ పండగ సందర్భంగా ప్రజలంతా సహజ సిద్ధమైన రంగులను వినియోగిస్తూ.. ఎలాంటి అవాంతరాలు లేకుండా జాగ్రత్తగా హెూలీ పండగను జరుపుకోవాలని ఆయన ప్రజలకు ఆకాంక్షించారు. అంతేకాదు, హెూలీ పండగ సందర్భంగా యువత వేగంగా బైకులు నడపడం, విన్యాసాలు చేయడం వంటివి చేయకుండా ఇంటివద్దే స్నేహితులు, కుటుంబసభ్యులతో ఉత్సాహంగా పండగను జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

20న డీవైఎఫ్ఐ మండల మహాసభ

నవతెలంగాణ -చండూరు

ఈనెల 20న మండల కేంద్రంలో జరిగే డీవైఎఫ్ఐ మండల 6వ మండల మహాసభలు జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి పిలుపునిచ్చారు. గురువారం ఈ మహాసభల కరపత్రాన్ని మండల నాయకులతో సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కూడా అనేక సమస్యల మీద పోరాటాలు నిర్వహించామని, యువకులు చెడు మార్గంలో నడవకుండా గంజాయి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతి పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని గుర్తు చేశారు. మండల వ్యాప్తంగా ఉన్న తాగునీటి,సాగునీటి సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ జేర్రిపోతుల ధనుంజయ గౌడ్, డివైఎఫ్ఐ మండల నాయకులు అయితగోని నాగరాజు, పగిళ్ల మధు, శ్రావణ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

తాగునీటిపై అధికారుల,సిబ్బంది నిర్లక్ష్యం

నవతెలంగాణ-మర్రిగూడ

మిషన్ భగీరథ తాగునీటి సరఫరా పై అధికారులు సిబ్బంది నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండలంలోని కొన్ని గ్రామాలలో సిబ్బంది తాగునీటి ట్యాంక్ లను రోజుల తరబడి శుభ్రం చేయకపోవడం,పైపులు లీకేజ్ ఉన్నచోట త్వరగా మరమ్మత్తులు చేపట్టకపోవడం కారణంగా త్రాగే నీరు కలుషితం అవుతుందని,తద్వారా అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉన్నదని ప్రజలు ఆరోపిస్తున్నారు.గురువారం మండలంలోని ఇందుర్తి గ్రామంలో మిషన్ భగీరథ తాగునీరు ఎరుపు రంగులో రావడంతో ప్రజలు కంగారు పడ్డారు.ప్రజల ఆరోగ్యంతో అధికారులు సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని గత కొన్ని రోజులుగా కలెక్టర్ ఆదేశానుసారం స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మండలంలో నీటిపారుదల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్న ఇలాంటి సంఘటనలు జరగడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని జనం మండిపడుతున్నారు.ఇలాంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి



నవతెలంగాణ -రాజాపేట

రాజపేట మండలం సింగారం గ్రామానికి చెందిన ఉపాధి కూలీ బొల్లారం నర్సమ్మ (55) గురువారం సాయంత్రం మృతి చెందారు. ఎప్పటిలాగే భర్త ఎల్లయ్య నరసమ్మలు ఉపాధి కూలీ పని చేసేందుకు వెళ్లి ఇంటికి వచ్చిన నర్సమ్మ మంచినీళ్లు తాగి కుప్పకూలిపోయింది. అపస్మారక స్థితికి చేరుకున్న నరసమ్మను హుటా హుటిన రాజపేట ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని సదరు డాక్టర్ సూచనల మేరకు రాజపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే నరసమ్మ మృతి చెందింది. నరసమ్మ ఎల్లయ్యల కు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలుండగా దళిత కుటుంబానికి చెందిన వారు పేదరికంలో కొట్టుమిట్టాడుతూ పూర్తిగా కూలి పైనే ఆధారపడి జీవిస్తున్నారు. ప్రభుత్వం ఆ కుటుంబానికి తక్షణమే సాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రత్యేక ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవ తెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

వయోవృద్ధులు, దివ్యాంగుల కై ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లాలోని , వయోవృద్ధులు,దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో పెద్ద మొత్తంలో వయో వృద్ధులు, దివ్యాంగులు ప్రజా వాణి కి రావడం, వారి సమస్యల పరిష్కారం కోసం క్యూ లైన్లలో నిలబడలేక పోవడం వంటి వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వయోవృద్ధులు, దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. ఈ మేరకు వయోవృద్ధులు, దివ్యాంగుల శాఖ అధికారులను ప్రత్యేక ప్రజావాణి నిర్వహణ కై ఇదివరకే ఆదేశించడమే కాకుండా, ఈ ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమానికి వైద్య ఆరోగ్యశాఖ, గ్రామీణ అభివృద్ధి, ఇతర శాఖ అధికారులు సైతం హాజరై అక్కడికక్కడే వారి సమస్యలను పరిష్కరించాలని ప్రజావానికి పిలిపించారు . గురువారం నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో సుమారు (49)మంది వయోవృద్ధులు, దివ్యాంగులు వచ్చేసి వారి ఫిర్యాదుల పరిష్కారానికి దరఖాస్తులను సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఒక్కొక్క ఫిర్యాదును పిర్యాదుదారు ఎదురుగానే క్షుణ్ణంగా పరిశీలించి ఆ పిర్యాదు పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరిగింది. సంబంధిత శాఖల అధికారులను తన వద్దకు పిలిపించుకొని అక్కడే ఫిర్యాదును పరిష్కరించాలని కోరడం జరిగింది. పై స్థాయిలో పరిష్కారం అయ్యే దరఖాస్తులపై దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయడం జరిగింది. మరికొన్ని పరిష్కారం కానీ వాటిని పరిష్కారం కావని, కోర్టు లేదా ఇతర వేదికల ద్వారా పరిష్కారం చేసుకోవాలని ఆమె సూచించారు. కాగా మొదటిసారి నిర్వహించిన వయోవృద్ధులు ,దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులలో దివ్యాంగులకు పెన్షన్ మంజూరు, ఉద్యోగ, ఉపాధి కల్పన, సదరం సర్టిఫికెట్ల దరఖాస్తులు సమర్పించగా, వయోవృద్ధులు పోషణ కోసం దరఖాస్తులను సమర్పించారు. తమ పిల్లలు తమను చూడటం లేదని ,తమ బాగోగులను చూసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తులను సమర్పించారు. వయోవృద్ధులైన తల్లిదండ్రులను వారి పోషణ బాగోగులను చూడకుండా కొడుకులు, కూతుళ్లు పట్టించుకోని కేసుల విషయంలో జిల్లా కలెక్టర్ ఆ ఫిర్యాదులపై చట్టప్రచారం చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలకు ఆదేశాలు జారీ చేశారు. వయోవృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేకించి రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ప్రత్యేకంగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల వయోవృద్ధుల సంఘం ,అలాగే దివ్యాంగుల సంఘం జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డి.ఆర్.ఓ వై. అశోక్ రెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని కృష్ణవేణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, డిఆర్డిఏ అధికారులు, తదితరులు ఈ ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.

జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం దారుణం



నవ తెలంగాణ -క్లాక్ టవర్

ప్రజా సమస్యలపై గొంతు ఎత్తిన సూర్యాపేట శాసనసభ్యులు మాజీ మంత్రి, గుంటకండ్ల జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం పట్ల నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్లోమాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కంచర్ల మీడియాతో మాట్లాడుతూ... ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు చేసిన వాగ్దానాలను నెరవేర్చకపోవడంపై అసెంబ్లీలో పెద్ద ఎత్తున ప్రశ్నిస్తే మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం దారుణమన్నారు.420 వాగ్దానాలు చేసి ఆరు గ్యారెంటిల తో అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వం.అడుగడుగున ప్రజలను వంచించిందని, ఇదే విషయాన్ని.. అసెంబ్లీలో జగదీశ్ రెడ్డి తీవ్రంగా ప్రశ్నిస్తే తట్టుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశంగా అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకే తీరని చేటన్నారు. ఇప్పటికైనా వెంటనే ప్రభుత్వం సస్పెన్షన్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని. తెలియజేశారు. అదేవిధంగా రేవంత్ రెడ్డి.. కెసిఆర్ ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు.. స్టేచర్ నుండి మార్చురికి పోతాడటం.. దారుణమని అన్నారు. నిరసనలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మెన్ మందడి సైది రెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, సింగల్ విండో చైర్మన్ దోటి శ్రీనివాస్ పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, కనగల్ మండల పార్టీ అధ్యక్షులు ఐతగొని యాదయ్య, సింగం రామ్మోహన్,కొండూరి సత్యనారాయణ మాజీ ఎంపీపీ కరీం పాషా, బొజ్జ వెంకన్న మాజీ జెడ్పిటిసి తుమ్మల లింగస్వామి.. మారగోని గణేష్, రావుల శ్రీనివాసరెడ్డి, మెరుగు గోపి, గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, శంషోద్దీన్ దొడ్డి రమేష్, రత్నగిరి శ్రీనివాస్ మాతంగి అమర్, కుందూరు ప్రవీణ్ రెడ్డి,కంకణాల వెంకటరెడ్డి, వీరమల్ల భాస్కర్ పేర్ల అశోక్ పెఊక యాదయ్య.. విద్యార్థి నాయకులు బొమరబోయిన నాగార్జున,అంబటి ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు

దళిత బంధు రెండో విడతను విడుదల చేయించాలి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వినతి

నవతెలంగాణ-నూతనకల్



గత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన దళిత బంధు పథకం రెండో విడతకు వెంటనే నిధులు విడుదల చేయించాలని దళిత బంధు సాధన సమితి రాష్ట్ర నాయకులు బత్తుల విద్యాసాగర్ కోరారు .బుధవారం హైదరాబాదులో %జూ% ప్రగతిభవన్ లో దళిత బంధు రెండో విడతను విడుదల చేయాలని కోరుతూ అసెంబ్లీలో చర్చించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం వెనుకబడిన దళితులను, దళిత వర్గాలను అభివృద్ధి చెందుటకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పథకం ద్వారా ఎంతోమంది అభివృద్ధి చెందిటం జరిగిందని ఆ పథకం కొనసాగింపులో భాగంగా కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రెండో విడతగా నియోజకవర్గానికి వంద మందిని ఎంపిక చేసి నిధులను జిల్లా కలెక్టర్ల అకౌంట్లో జమ చేశారని తెలిపారు. అట్టి డబ్బులు ప్రస్తుతం రేవంత్ రెడ్డి సర్కారు లబ్ధిదారులకు ఇవ్వనీయకుండా దళితులపై కక్షపూరితంగా అకౌంట్లను ఫ్రీజు చేయడం జరిగిందని, ఇప్పటికైనా గత ప్రభుత్వం కేటాయించిన నిధులను విడుదల చేసి దళితుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎక్కువ నిధులు కేటాయించి అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా దళితుల అభివృద్ధికి పాటుపడే విధంగా జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి దళితులను ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో.దళిత బందు లబ్ధిదారులు బత్తుల విజయ్ కుమార్, కొచ్చర్ల బాబు, ఉప్పలయ్య బత్తుల గాంధీ, జోషి, కుమార్, బచ్చలకూరి సైదులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-కేతపల్లి



ప్రజా సమస్యల పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. గురువారము కేతేపల్లి మండల కేంద్రంలోని ఎన్ఎస్ఆర్ భవన్‌లో పార్టీ విస్తృత స్థాయి సమావేశం చింతపల్లి లూర్దు మారయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం లో పాల్గొని ఆయన మాట్లాడుతూ...ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందినవి, ఎన్నికల సమయంలో ఎన్నో వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మర్చిపోతున్నారరు. రోజురోజుకీ నిరుద్యోగం తీవ్రస్థాయిలో పెరిగిపోతోంది అని చెప్పారు. ప్రజల కొనుగోలు శక్తి క్షీణించి అప్పుల బారిన పడతా ఉన్నారు అని అన్నారు. ప్రభుత్వాలు విధించే పన్నుల భారంతో. వంట నూనెలు పప్పు ధాన్యాలు ఇతర నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగి పేద మధ్యతరగతి ప్రజలపై భారం పడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడేటందుకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమములో జిల్లా కమిటీ సభ్యులు బొజ చిన్న వెంకులు సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కోట లింగయ్య, శ్రీనివాస్, చెరుకు సత్తయ్య, కర్ర బాలయ్య, గాదె సత్తిరెడ్డి, ఒంగూరి వెంకన్న, చెరుకు రమేష్, పేరిక మల్లయ్య, సుంకరి సత్తయ్య, నీలం సైదులు, వీరబోయిన చౌడయ్య పాల్గొన్నారు.

సగంలో నిలిచిపోయిన పెద్ద మజీద్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కు వినతిపత్రం అందజేసిన నమాజిలు

నవతెలంగాణ-సూర్యాపేట



పట్టణంలోని గ్రంథాలయం సమీపంలో 500 సంవత్సరాల క్రితం నిర్మితమైన పెద్ద మజీద్ నిర్మాణం పూర్తికి నిధులు మంజూరు చేయాలని నమాజిలు విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో మజీద్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కు వినతిపత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడారు. గతంలో 2018 సంవత్సరంలో 50 లక్షలు మంజూరు అయ్యాయని దీంతో మసీద్ నిర్మాణం సగం వరకే పూర్తి అయిందని తెలిపారు. ఆతర్వాత 28-12-2022 నాడు మరో రూ.50 లక్షలు మంజూరు చేస్తూ నాటి ప్రభుత్వం జి.ఓ విడుదల చేసిందన్నారు. దీంతో పాటు బాహ్మణ సదన్ నిర్మాణానికి కూడా రూ.50 లక్షలు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. ఇందులో బ్రాహ్మణ సధన్ భవన నిర్మాణం పూర్తి అయి నిధులు కూడా విడుదల కావడం జరిగిందని తెలిపారు. కాగా దీంతో పాటు పెద్ద మజీద్ కు మంజూరు అయిన నిధులు నేటికి కూడా ఒక్క రూపాయి విడుదలకు నోచుకోక పోవడంతో కాంట్రాక్టర్ మజీద్ నిర్మాణాన్ని చేపట్టకుండా మధ్యలోనే వదిలేశాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సగం నిర్మాణంతో మజీద్‌లో నమాజులు చేసుకోవడానికి ఇబ్బందులు ఏర్పడుతునాయని వారు పేర్కొన్నారు. ప్రధానంగా రంజాన్ సందర్భంగా సగం పూర్తి అయిన మజీద్‌లో ప్రతి రోజు జరిగే నమాజులతో పాటు ఇఫ్తార్, రాత్రి ప్రత్యేకంగా చదివే తర్రా విహ్ నమాజ్ ల సమయంలో పలు రకాల ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తంచేశారు. మజీద్‌లో కరెంట్ లేకపోవడంతో ఇతర వసతులు లేక ప్రతి రోజు నమాజు కు వచ్చే వారు అవస్థలు పడుతున్నారని తెలిపారు. కావున నమాజిల ఇబ్బందులను గుర్తించి త్వరగా నిధులు విడుదల చెయాల్సిందిగా కలెక్టర్ కు వారు విజ్ఞప్తి చేశారు.కలెక్టర్ స్పందిస్తూ ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడుతామని చెప్పారు. వినతిపత్రం అందజేసిన వారిలో సయ్యద్,యస్ కె జహంగీర్, సుభాని, యూసుఫ్,సుభాని,కలిమ్, ముస్తఫా పాల్గొన్నారు.

పట్టణ సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



నలగొండ పట్టణంలో వివిధ వార్డులలో లింక్ రోడ్లు, శ్మశాన వాటికల అభివృద్ధి, డ్రైనేజీ నిర్మాణాలు, మంచినీరు, విద్యుత్తు తదితర సమస్యల పరిష్కారం కోసం తక్షణమే చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం కోరారు. గురువారం ఆ పార్టీ నల్గొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా హాశం మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా మార్చి 1 నుండి 10 వరకు సీపీఐ(ఎం) నాయకులు పలు బృందాలుగా పట్టణ ప్రజల సమస్యలను పరిశీలించడం జరిగింది. అట్టి సమస్యలను క్రోడీకరించి సుమారు 60 రకాల సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. పట్టణంలో ప్రధానంగా పానగల్లు పెద్ద బండ తదితర శివారు ప్రాంతాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు . నల్గొండ పట్టణం ఏడు గ్రామపంచాయతీలు విలీనం అయిన తర్వాత విలీన పంచాయతీలు, శివారు ప్రాంతాల కు లింకు రోడ్లు లేక వార్డు కార్యాలయాలకు వెళ్లడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. యు జి డి నిర్మాణాలు జరిగిన చోట వెంటనే మరమ్మత్తులు చేపట్టకపోవడంతో పెద్ద గుంతలు పడి ప్రమాదాలు జరుగుతున్న పరిస్థితి ఉన్నది. కతాల గూడెం, చర్లపల్లి, పెద్దబండ,పానగల్, తదితర ప్రాంతాల్లో ఉన్న స్మశాన వాటికలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఆక్రమణకు గురవుతున్న పరిస్థితి ఉన్నదని అన్నారు. పట్టణంలో నేటికీ కొన్ని ప్రాంతాల్లో ఇంటింటికి మంచినీటి నల్ల సౌకర్యం కూడా లేని దుస్థితి ఉన్నదని అన్నారు డ్రైనేజీ నిర్మాణాలు సరిగా లేక పెద్ద పెద్ద మురికిగుంటలు ఏర్పడి దోమలకు నిలయాలుగా మారి ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని అన్నారు.మార్చి ఒకటి నుండి పది వరకు సీపీఐ(ఎం) ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని అనేక ప్రాంతాలు పరిశీలించి ప్రజల ద్వారా ప్రజా సమస్యలను తెలుసుకోవడం జరిగిందని అన్నారు. నల్గొండ పట్టణంలో ప్రణాళిక బద్ధమైన అభివృద్ధి జరగకుండా అసంబద్ధంగా ప్రజాప్రతినిధుల ఇష్టానుసారంగా పనులు జరుపుతూ ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నట్లు కనిపించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, దండెంపల్లి సరోజ, కోట్ల అశోక్ రెడ్డి, గాదె నరసింహ, పాక లింగయ్య, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, గుండాల నరేష్, భూతం అరుణ, సలివోజు సైదాచారి, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, సర్దార్ అలీ పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతును నొక్కేందుకు ప్రభుత్వం కుట్ర

- మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు అప్రజాస్వామికం
- తెలంగాణ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్గొండ అంజి

నవతెలంగాణ-మునుగోడు



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే 14 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వంపై ప్రశ్నించే గొంతును నొక్కేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని తెలంగాణ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్గొండ అంజి ఆరోపించారు . గురువారమైన మునుగోడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్పష్టమైన కారణం లేకుండా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై వేటు హేయమైన చర్య అని అన్నారు.రైతుల, మహిళల, వృద్ధుల పక్షాన నిలదీసిన ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై సర్కార్ కుతంత్రపు చర్యలపై ఆగ్రహం జగదీశ్ రెడ్డి గొంతు నొక్కి ఏదో సాధిస్తామంటే అది సర్కార్ పిచ్చి ఆలోచన మాత్రమే అని అన్నారు.తెలంగాణ సమాజం అంతా చూస్తోంది ప్రజాక్షేత్రంలో ప్రతిదానికీ ప్రభుత్వం సమాధానం చెప్పాల్సింది పోయి , సస్పెండ్ చేయడం చేయడం ప్రభుత్వానికి పిరికిపంద చర్య అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీలు నెరవేర్చకుంటే రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం మీద దండయాత్ర చేస్తాం అని హెచ్చరించారు . మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పై సస్పెండ్ కు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని టిఆర్ఎస్ , టిఆర్ఎస్వి నాయకులకు పిలుపునిచ్చారు.

స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి

- డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామంలో గురువారం డీవైఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం యువతకు ఉపాధి అవకాశాల కోసం నైపుణ్యాన్ని పెంపొందించేందుకు జిల్లా కేంద్రాలలో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రభుత్వాన్ని నిలదీశారు. గత రాష్ట్ర ప్రభుత్వాల మాదిరిగానే యువత పట్ల ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్ గ్రామ అధ్యక్ష కార్యదర్శులు పాలమకుల రాకేష్,వనం విజయకుమార్ నాయకులు బొడిగె సైదులు, దొడ్డి లింగస్వామి, లింగస్వామి, గంగాదేవి నరేష్ పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోని మౌలిక సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మోతే



డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోని మౌలిక సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ప్రభుత్వాని డిమాండ్ చేశారు గురువారం మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక సమస్యలు పై సర్వేనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాటాల ద్వారా ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్రూం ఇల్లు పంపిణీ చేసిందన్నారు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో సీసీ రోడ్లు మురికి కాలువలు విద్యుత్ దీపాలు సౌకర్యాలు ఇప్పటికి కల్పించలేదన్నారు అందువలన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు సీసీ రోడ్లు పక్కన మురికి కాలువ లేక వర్షాకాలంలో వీధులు బురద మాయమై ప్రజలు అంటురోగల ఫాలో అవుతున్నారు అన్నారు ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేనియెడల పేదలను సమీకరించి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ములుకూరు గోపాల్ రెడ్డి మండల కమిటీ సభ్యులు చర్లపల్లి మల్లయ్య దోసపాటి శ్రీను జై స్వరాజ్యం గురజాల వెంకన్న ఎస్ రామ్ రెడ్డి ఎడమ పద్మ పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో హోలీ నిర్వహించుకోవాలి

- ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నేడు నిర్వహించుకోనున్న హెూళీ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో ఇతరులకు హాని కలిగించకుండా జిల్లా ప్రజలందరూ కలిసిమెలిసి సంతోషంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పి. శరత్ చంద్ర పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికి హెూళీ పండుగ శుభాకాంక్షల తెలియజేస్తూ పండుగ ఉత్సవాలు జరుపుకునే యువత ప్రమాదాలకు దూరంగా ఉండాలని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని,డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తాం అన్నారు.మహిళ పట్ల మర్యాదగా ప్రవర్తించాలని ఎవరైనా ఆకతాయిల మహిళలను వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వారి పట్ల షి టీమ్ బృందాల నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యువత వాహనాలను విచ్చలవిడిగా వేగంగా నడపవద్దు అని కోరినారు. నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దు. ప్రార్ధనా మందిరాల వద్ద రంగులు చల్లవద్దు అన్నారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా చర్యలు తప్పవు అని అన్నారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని ఎస్పి గారు విజ్ఞప్తి చేసినారు.

పరీక్ష మెటీరియల్ పంపిణీ

నవతెలంగాన-చిట్యాల

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో గురువారం 10వ తరగతి విద్యార్థులకు భారతీయ జనతా పార్టీ పట్టణ నాయకులు కందాటి చంద్రారెడ్డి ఆర్థిక సాయంతో బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి మాస శ్రీనివాస్, చిట్యాల బీజేపీ పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్, చిట్యాల పట్టణ నాయకులు బానుక ఉదయ్ చేతుల మీదుగా పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, స్కేలు పెన్సిల్ ఎరైజర్ పంపిణీ చేశారు.

విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

- ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-భువనగిరి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ లను తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం అన్నారు. గురువారం భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం జిల్లాఉపాధ్యక్షులు ఈర్ల రాహుల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ కొఠారి కమిషన్ ప్రకారం రాష్ట్ర బడ్జెట్లో 30శాతం నిధులు, కేంద్ర బడ్జెట్లో 10 శాతం నిధులు కేటాయించాలని చెబుతుందన్నారు. కానీ దానికి అనుగుణంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించడం లేదన్నారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో పెండింగ్ లో ఉన్నటువంటి రూ. 4300కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్లను విడుదల చేయడం కోసం బడ్జెట్లో నిధులు కేటాయించాలన్నారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల, చౌటుప్పల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మండలానికో జూనియర్ కళాశాల, నియోజకవర్గానికి ఇంటిగ్రేషన్ పాఠశాలకు, సంక్షేమ హాస్టళ్లకు సొంతభవనాలకు, గురుకులాల సొంత భవనాలకు తగిన నిధులు ఈ బడ్జెట్ సమావేశాల్లో కేటాయించాలని అన్నారు. తక్షణమే రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించాలన్నారు. ఈ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ కోసం బడ్జెట్ కేటాయించాలన్నారు. లేనివెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, జిల్లా సహాయ కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్ ,జిల్లా కమిటీ సభ్యులు ఈర్ల కార్తీక్ ,భవాని శంకర్, పూజిత, ఇందు, నేహాల్, శ్రావణ్ పాల్గొన్నారు.

రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ పూర్తిగా అమలు చేయాలి

- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి

నవతెలంగాణ-డిండి



డిండి మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలో సీపీఐ రాష్ట్రపార్టీనీ బలోపేతం చేసే దిశగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి డిండి మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో సీపీఐ గ్రామ శాఖ మహాసభను నిర్వహించారు. సభ అధ్యక్షులుగా జినుకల అంజయ్య వహించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని, రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇవ్వాల్సిన పథకాలను పూర్తిగా అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో రేషన్ కార్డులు లేని ప్రజలు నూతన రేషన్ కార్డుల కోసం గత పది సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్నారని వెంటనే వారికి నూతన రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్లు లేని నిరుపేదలకు మాత్రమే ఇవ్వాలని ఈ పథకాల విషయంలో జాప్యం చేయవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం నూతన సిపిఐ గ్రామ శాఖను ఎన్నుకోవడం జరిగింది. కార్యదర్శిగా యాసాన్ని సత్యవతి మధుసూదన్‌రెడ్డి,సహాయ కార్యదర్శి గాకదారి శ్రీనయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తూమ్ బుచ్చిరెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మైనోద్దీన్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, మాజీ గ్రామశాఖ కార్యదర్శి జిల్లెల శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

17, 18 తేదీల్లో అంగన్వాడీల 48 గంటల సమ్మె

- సమ్మె నోటీస్ అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీలు ఈనెల 17 18 తేదీలలో 48 గంటల పాటు సమ్మె నిర్వ హించ నున్నారు ఈ సమ్మెకు సంబం ధించిన నోటీసులు బుధవారం సిడిపిఓ కార్యాలయంలో కవితకు అందజేశారు ఈ సందర్భంగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు బొందు పార్వతి, సిఐటియు జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి తిరుపతి రామ్మూర్తి లు మాట్లాడుతూ ఐసిడిఎస్ను నిర్వీర్యం చేసే పిఎం శ్రీ పథకాన్ని మొబైల్ అంగన్వాడి సెంటర్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా ఆపాలని, అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అంగన్వాడీలను సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పర్మినెంట్ చేయాలని ఎన్నికలో ఇచ్చిన హామీ ప్రకారం 18 వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 17, 18 తేదీలలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తున్నామని అంగన్వాడీలు సంఘాలకు అతీతంగా అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ నాయకులు స్వరాజ్యం రాదాబాయి ప్రమీల అరుణ సైదమ్మ రషీద బేగం, షాహీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరును కరువు మండలంగా ప్రకటించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



భూగర్భ జలాలు అడుగంటి పంటలు ఎండిపోయిన, ఆలేరు మండలాన్ని ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించాలని, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం డిమాండ్ చేశారు. ఆలేరు మండలం శర్బనపురం గ్రామంలో గురువారం సీపీఐ(ఎం) మండలం కమిటీ ఆధ్వర్యంలో ,ఎండిన వరి పంట పొలాలు రైతులతో కలసి పరిశీలన చేసి మాట్లాడారు. ఎండిపోయిన వరి పంటలకు ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని సూచించారు రైతులకు ఎకరానికి 30 వేల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ముందు చూపు లేకుండా యాసంగి సీజన్ ప్రారంభంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన రైతులు నేడు నష్ట పోయారని తెలియజేశారు.అధికారులు యుద్ధప్రాతిపదికన ఆలేరు మండల వ్యాప్తంగా అన్ని గ్రా మాలలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేయాలన్నారు. లేని పక్షంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ , మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్యరాజయ్య, శర్బనపురం శాఖా కార్యదర్శి కారె రాజు, నాయకులు సూదగాని మల్లేష్, అంగడి యాదగిరి, గడ్డమీది యాదగిరి, బుగ్గ ఎర్రయ్య, రైతులు సిద్దులు, రామ నరసయ్య, యాదగిరి, యాదమల్లయ్య పాల్గొన్నారు.

'వృద్ధులకు సేవ చేయడం అదృష్టం'

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

వృద్ధులకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రిభువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ లక్ష్మి నర్సింహారెడ్డి అన్నారు. గురువారం చౌటుప్పల్ మండలం పెద్దకండూరులోని సాయి యాదాద్రి సేవా ఆశ్రమంలో గల వృద్ధాశ్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సంచార వైద్య వాహనంతో ఎస్బిహెచ్ జిల్డ్ ట్రస్ట్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా వృద్ధుల కోసం తమ సంచార వాహనంతో సుమారు 120 వైద్య శిబిరాలు నిర్వహించి, ఉచితంగా పరీక్షలు, మందులు అందజేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ జయశ్రీ, డాక్టర్ వై.అనిల్ రెడ్డి రోగులను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిహెచ్ జిల్డ్ ట్రస్ట్ చైర్మన్ డి.వి. సురేష్ కుమార్ ట్రస్టీ ఆర్.స్వర్ణలత అడ్వైజర్ ఎస్. విజయ్ కుమార్ రెడ్ క్రాస్ జిల్లా జిల్లా వైస్ చైర్మన్ దీడ్డీ బాలాజీ డైరెక్టర్లు పి.శ్రీనివాస్ రెడ్డి, కే.ప్రభాకర్ రెడ్డి,జంపాల అంజయ్య, ఎస్.ఎన్. చారి వృద్ధాశ్రమ మేనేజర్ ఐ.పద్మ, సిస్టర్ వెంకమ్మ,లావణ్య, స్వచ్చంద సేవకులు ఎస్పి ఉపేందర్, స్పందన, రేణుక, అవ్వారి గోవర్ధన్ పాల్గొన్నారు.

ఎంజియూ క్రీడా ప్రాంగణాల వినియోగంపై నివేదన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఎంజీయూలోని క్రీడా ప్రాంగణాలను రాష్ట్ర జాతీయ స్థాయి ప్రమాణాలకు తగినట్టు అభివృద్ధి చేసిన దృష్ట్యా ముమ్ముందు చలో ఇండియా లాంటి జాతీయ స్థాయి పోటీల నిర్వహణకు అవకాశం కల్పించాలని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాల దేవికి విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ హరీష్‌కుమార్ నేతృత్వంలో నివేదించారు. ఈ సందర్భంగా వారిని ప్రత్యక్ష పరిశీలనకు ఆహ్వానించినట్లు హరీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ బోర్డ్ సభ్యులు సోమలింగం, శ్రీనివాసరెడ్డి, డా రామావత్ మురళి పాల్గొన్నారు.

సంతోషకర వాతావరణంలో హోలీ పండుగ జరుపుకోవాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

ఎలాంటి గొడవలకు తావు లేకుండా,కుల మతాలకు అతీతంగా శాంతియుత సంతోషకర వాతావరణంలో హోలీ పండుగ జరుపుకోవాలని తుంగతుర్తి సర్కిల్ సీఐ శ్రీను నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సంవత్సరంలో మాట్లాడుతూ సాంప్రదాయ రంగులు ఉపయోగించాలని,ఎదుటి వారికి ఇబ్బంది కలిగించవద్దని, మహిళల పట్ల మర్యాదగా ఉండాలని సూచించారు.హోలీ పేరుతో.... రోడ్డు మీద వెళ్లే సంబంధంలేని వారిపై రంగులు చల్లితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రోడ్లపై గుంపులు గుంపులుగా ర్యాలీలు నిర్వహించవద్దని హెచ్చరించారు. మద్యం సేవించి రోడ్లపై న్యూసెన్స్ క్రియేట్ చేసిన కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని తెలిపారు.నీటి ప్రవాహం లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దు అని,ప్రార్థన మందిరాల వద్ద రంగులు చల్ల వద్దు అని హెచ్చరించారు.

విద్యార్థుల కు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ

నవతెలంగాణ-నిడమనూరు

ఓ చిన్నారి జన్మదినం సందర్భంగా తమ గ్రామంలోని మండల పరిషత్ పాఠశాల లో విద్యనభ్యసించే విద్యార్థుల కు పరీక్ష ప్యాడ్ లను పంపిణి చేశారు. మండలం లోని బొక్కమంతలపాడు ప్రాథమిక పాఠశాలలో గ్రామానికి చెందిన జిల్లాపల్లి నవీన్ సుష్మ కూతురు లేఖ శ్రీ పుట్టిన రోజు సందర్భంగా అందరికి ఆదర్శం గా నిలిచేలా పరీక్ష ప్యాడ్ లు పెన్ను లు పెన్సిల్ అందజేశారు. వినూత్నంగా ఆలోచించి పాఠశాల లో పుట్టిన రోజు చేసుకున్న చిన్నారి శ్రీ లేఖ కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నక్క రమేష్ అరవ అశోక్ సునీత సత్యం మట్టయ్య ఈసందర్భంగా ఆశీర్వదించారు.

గ్రూప్ వన్ ర్యాంకర్‌కు అభినందన

నవతెలంగాణ-మిర్యాలగూడ



రాష్ట్ర ప్రభుత్వం విడుదల గ్రూప్ వన్ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ సాధించిన తేజావత్ అశోక్ నాయక్ ను బంజారా ఉద్యోగుల సంఘం, బంజారా సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద శాలువా, బొకె తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు జైత్రం నాయక్,దశరథ్ నాయక్ లు మాట్లాడుతూ నిరుపేద వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన అశోక్ నాయక్ రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచడం అభినందనీ యమన్నారు. కాబోయే డిప్యూటీ కలెక్టర్ అశోక్ నాయక్ ను బంజారా నిరుద్యోగ యువతీ, యువకులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ గురుకులం పాఠశాలలో చదివి అశోక్ నాయక్ ర్యాంక్ సాధించి పలువురి మన్ననలు పొందడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో శ్రీధర్ గౌడ్,సీతారాం నాయక్,మత్రు నాయక్,రవీందర్ నాయక్, మక్ల నాయక్,శంకర్ నాయక్, నాని నాయక్,జ్యోతి బసు పాల్గొన్నారు.

మురికి కూపంగా మున్సిపాలిటి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



మురికి నీటితో నిండిన కాలనీలో అధికారులు వెంటనే డ్రెయినేజీ నిర్మాణం చేపట్టి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలి సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ డిమాండ్ చేశారు. గురువారం పోచంపల్లి మున్సిపల్ పట్టణ కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో 5, 6వ వార్డులను సందర్శించి మాట్లాడారు. ఈ సందర్భంగా పోచంపల్లి మున్సిపల్ పట్టణంలోని ఐదు ఆరు వార్డులకు సంబంధించిన కాలనీలా మురుగునీరు మొత్తం రోడ్డు మీదకు వచ్చి అక్కడ చెరువును సైతం తలపిస్తున్న పరిస్థితి ఉందని ఆ మూసి నీరు మొత్తం చెరువులగా మారడం వల్ల అక్కడ విపరీతమైన దుర్వాసన వచ్చి ప్రజల ఆరోగ్యాలు దెబ్బ తినే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కన్నులకు కట్టినట్టుగా కనిపిస్తుందన్నారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కోటా రామచంద్రారెడ్డి కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి పున్నమోని కృష్ణ నాయకులు వారాల మల్లారెడ్డి, కృష్ణ, అనసూయ శ్రీరాములు, కిష్టయ్య, వీర భాను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు మృతి



నవతెలంగాణ-అర్వపల్లి

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ ముత్యాల బాబు (92) గురువారం మృతిచెందారు. ఆయన భౌతి కకాయాన్ని పలువురు నాయకులు సందర్శించి నివాళులర్పించారు. సీనియర్ నాయకులు కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి మల్లు స్వరాజ్యం ఉద్యమంలో కలిసి పని చేసిశారు. మాజీ జడ్పీటీసి దావుల వీరప్రసాద్ యాదవ్ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్టెల మల్లేష్ ముదిరాజ్,వర్కింగ్ ప్రెసిడెంట్ కడారి నరేష్ ,సీనియర్ నాయకులు పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య మాజీ జడ్పీటీసి జీడి భిక్షం సినియర్ కళాకారుడు ఈదూరు వీర పాపయ్య ఉప్పు సత్య నారాయణ వారికి నివాళి అర్పించారు. చింతిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నా మాల మహా నాడు జాతీయ నాయకులు రెంటాల కరుణ కుమార్, మార్కెట్ డైరెక్టర్ భైరబోయిన సైదులు సాయిని. ఉపలయ్య సమ్మయ్య కుంభం. వెంకన్న, నీలం. రామకృష్ణ, కట్టబాత్తిని శ్రీను మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సుపరిపాలనా దినోత్సవం



నవతెలంగాణ-అర్వపల్లి

అర్వపల్లి స్థానిక విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ లో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు మేఘన విద్యాశాఖ మంత్రి, యశ్వంత్ క్రీడాశాఖ మంత్రి , రిక్షిత్ ఎమ్మెల్యేగా గా, కలెక్టర్ గా భగతి నివాసి, డి.ఈ. ఒగా యశస్విని, ఎంఈఓగా సంజయ్ పాఠశాల మేనేజర్గా వినయ్, ప్రధానో పాధ్యాయులుగాగా ప్రనహర్షిత ఉపాధ్యాయిని ఉపాద్యాయులు గా చిన్నారులు పాల్గొన్నారు. తరువాత వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులతో నిర్వహించారు జ.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ చిన్నారులు చక్కగా చదువుకొని ఉన్నత స్థానాలకు వెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజర్ పులిజాల వేణు గోపాల్ రావ్,హెడ్ మాస్టర్ ఆనంతోజు వీరాచారి,ఉపాధ్యాయ బృందం కార్యదర్శి మొగుళ్ళ మహేష్ ఉపాధ్యాయిని ఉపాద్యాయులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు



నవతెలంగాణ-మర్రిగూడ

హెూలీ పండుగ సంబరాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి మండల ప్రజలకు సూచించారు.గురువారం స్థానికంగా ఆయన మాట్లాడారు యువత బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించరాదని, ఓవర్ స్పీడ్తో వెహికల్స్ నడపొద్దని, అత్యవసర ప్రయాణాలు చేసే వారికి ఇబ్బంది కలిగించరాదని హెచ్చరించారు.శరీరానికి హాని కలిగించే కెమికల్స్తో కూడిన రంగులను వాడకుండా ప్రజలు సహజ సిద్ధమైన రంగులను వాడాలన్నారు. అదేవిధంగా యువత చెరువులు, కుంటలు, బావుల వద్దకు వెళ్లవద్దని హెచ్చరించారు.

శ్రీక్రిష్ణ మందిరంలో కల్యాణోత్సవం

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని తాళ్ళవెల్లెంల గ్రామంలోని శ్రీ క్రిష్ణా మందిరంలోశుక్రవారం పాల్గుణ పౌర్ణమి సందర్భంగా శ్రీ క్రిష్ణా సంపూర్ణ కల్యాణోత్సవంను నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వహాకుడు పామనగుళ్ళ వెంకన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలను, 108 మంది క్రిష్ణ భక్తులతో శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం, హెూమంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించబడుతాయన్నారు. ఆనంతరం మందిరం ఆవరణలో హెూలి వేడుకలను నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ పూజ కార్యక్రమాలలో పాల్గొన్న భక్తులకు అన్న ప్రసాదంను అందజేయబడుతుందని ఆయన తెలిపారు. ఈ పూజ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

జాతర నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

నవతెలంగాణ-వేములపల్లి

జిల్లాలో జరిగే జాతరలో శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి జాతర పేరుగాంచినది. జాతర లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు, ఈవో మృత్యుంజయ శాస్త్రి గురువారం తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని ఆమనగల్ జాతర 12 నుండి 15 వరకు నిర్వహించనున్నారు. రెండో రోజు జాతరలో వివిధ క్రీడలకు సంబంధించిన పోటీలను నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం జబర్దస్త్ బృందం చే కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించి, తీర్థ ప్రసాదాల స్వీకరించగలరని కోరారు. 14 తెల్లవారుజామున అగ్నిగుండాలు 15న అమ్మవారికి బోనాలు సమర్పించనున్న ట్లు తెలిపారు. సూర్యాపేట ,మిర్యాలగూడ నుండి బస్సు సౌకర్యం ఉన్నట్లు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

కుప్పిరెడ్డిగూడెంలో వేడుకలకు సర్వం సిద్ధం

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

మున్సిపల్ పరిధిలోని 10 వ వార్డు కుప్పిరెడ్డిగూడెం లో శ్రీ తిరపతమ్మగోపయ్య స్వాముల వార్షికోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. గత ముప్పై ఏండ్లుగా గ్రామంలో స్వామివార్ల కళ్యాణ మహెూత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించడం ఆనవాయితీ. గతం లో తాత్కాలికంగా నిర్మించిన దేవాలయం శిథిలం కావడంతో మూడేళ్ల క్రితం గ్రామస్తులు విరాళాలు సేకరించి నూతన దేవాలయాన్ని నిర్మించి వేడుకలు చేస్తున్నారు. దేవాలయ నిర్వహణకు 18 మంది సభ్యులతో కమిటి ఏర్పాటు చేయగా ప్రతి ఏటా ఒకరు బాధ్యత తీసుకొని సమన్వయంతో వేడుకలను విజయవంతం చేస్తారు. కుప్పిరెడ్డి గూడెం తో పాటు రాయినిగూడెం, కేటి అన్నారం సమీప గ్రామాల ప్రజలు కార్యక్రమాలకు హాజరుకానున్నారు.

కార్యక్రమాల వివరాలు .....

గురువారం రాత్రి గణపతి పూజ తో కార్యక్రమాలు ప్రారంభించి శుక్రవారం ఉదయం భక్తి శ్రద్ధలతో తిరుపతమ్మ గోపయ్య స్వామిల కళ్యాణం అనంతరం అన్నదానం సాయత్రం స్వామి వార్ల విగ్రహాలను మహిళల కోలాటం డప్పు చప్పులతో ఊరేగింపు చేస్తారు. శనివారం మహిళలు బోనాలు, సామూహిక ప్రభ బండ్లతో ఉత్సాహంగా ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించి పొట్టేళ్లను బలి ఇస్తారు.

లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక దృష్టితో లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి కృషి చేశామని మునుగోడు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ గురువారం అన్నారు. చౌటుప్పల్ మండలంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక దృష్టితో లోవోల్టేజ్ సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్రెడ్డి రాజు మునుగోడు ఎన్నికల సమన్వ యకర్త పబ్బు రాజు గౌడ్లు తెలిపారు. ఈ సందర్భంగా పబ్బు రాజు గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలంగాణలో ఎక్కడ లేని విధంగా విద్యుత్ శాఖ మాత్యులు భట్టి విక్రమార్కతో మాట్లాడి నియోజకవర్గానికి ప్రత్యేక బడ్జెట్ తీసుకొచ్చి ఎన్నో ఏళ్లుగా రైతులు,ప్రజలు ఎదుర్కొంటున్న లో వోల్టేజ్ సమస్యల పరిష్కారం చూపడం జరు గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, మాజీ సింగిల్విండో చైర్మన్ వెల్గా రాజశేఖర్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు నరసింహ గౌడ్ విద్యుత్ శాఖ డిఈ మల్లికార్జున్ ఏడిఈ పద్మ ఏఈ సతీష్, నాయకులు మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉబ్బు వెంకటయ్య, గుండు మల్లయ్య గౌడ్ మాజీ మున్సిపల్ అధ్యక్షులు మోగుదాల రమేష్ గౌడ్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, రామలయ గుడిచైర్మన్ బొబ్బిల మురళి, మాజీ కౌన్సిలర్లు బాబా షరీఫ్, బొంగు జంగయ్య గౌడ్, బోడిగే బాలకృష్ణ గౌడ్, బండమీది మల్లేశం, బత్తుల విప్లవ కుమార్ గౌడ్, కేతరాజు అచ్చయ్య,రావుల స్వామి,మాజీ సర్పంచ్ లు జాల మల్లేష్,ఉదరి నరసింహ, ముద్దం సుమిత్ర సత్తయ్య,దేప రాజు,గోపన్న మహేష్,కళ్లెం దయాకర్ రెడ్డి, ఎర్రగోని లింగస్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు యాట శంకరయ్య పాల్గొన్నారు.

అఖిల భారత యాదవ మహాసభ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-పెద్దవూర

మండల కేంద్రంలో అఖిల భారత యాదవ మహా సభనూతన మండల కమిటీ ని గురువారం, జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండలు, రాష్ట్ర కార్యదర్శి లోడంగి గోవర్ధన్ పెద్దవూర మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్ అధ్యక్షతన ఎన్నుకున్నారు.అధ్యక్షులు వీరబోయిన వెంకటయ్య యాదవ్,ప్రధాన కార్యదర్శి గా కుంటి గొర్ల రాజశేఖర్ యాదవ్,యూత్ అధ్యక్షులు మన్నెం రాము యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా రేపాకుల సాయికుమార్ యాదవ్ ను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ రాజకీయ, ఆర్థిక, ఉద్యోగ,సామాజిక,సంఘం అభివృద్ధి కోసం మన మంత ఐక్యతతో ఉండాలని కోరుతున్నామని,యాదవులంతా ఐక్య మత్యంగా ఉండి మన జాతికి ఏదైనా సమస్య వస్తే అందరం ఏకతాటిపై వచ్చి ఆ సమస్యను పరిష్కరించుకుందామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ అధ్యక్షులు సోమనబోయిన సుధాకర్, మాజీ జెడ్పిటిసి జంగిటి నర్సింహ,గుణేమోని వెంకటేశ్వర్లు మెండె సైదులు,రాయన బోయిన శ్రీనివాసులు,నడ్డి లక్ష్మయ్య,పుట్టపాక అంజయ్య,నక్క ముత్యాలు, గుండెబోయిన లక్ష్మయ్య,చింతల ఆంజనేయులు, ముత్యాల శ్రీనివాసులు,పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ వనపర్తి జిలా ఇన్చార్జ్గా లక్ష్మితిరుపతి నియామకం

నవతెలంగాణ-డిండి

డిండి మండలం ప్రతాప్ నగర్ గ్రామనికి చెందిన మాజీ సర్పంచ్, యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మీ తిరుపతిని వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ ఇంచార్జ్గా నియమించినట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశం తనకు కల్పించినందున కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ, యూత్ కాంగ్రెస్ ని మరింత భలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు. నాపై నమ్మకం తో ఇండియన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఉదయ్ చీబ్ ఆదేశాలతో నన్ను వనపర్తి జిల్లా ఇంచార్జ్ గా నియమించిన రాష్ట్ర ఇంచార్జ్ సురభి ద్వివేది, ఖాలీద్, రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు. తన నియామకానికి సహకరించిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేశారు.

రోషమ్మకు సంతాపం

నవతెలంగాణ-పెనపహాడ్

మండలంలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కేకే మాతృమూర్తి నకిరేకంటి రోషమ్మ మృతిచెందింది. ఆమె మృతదేహాన్ని గురువారం సూర్యాపేట మాజీ జెడ్పీటీసీ జిడి బిక్షం, గ్రామ మాజీ సర్పంచ్ సత్య నారాయణ, 10 టీవీ రిపోర్టర్ రాంబాబు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు భార్గవ్ సందర్శించి నివాళులర్పించారు. కుటుంబాన్ని పరా

అర్హులందరికీ డబుల్ బెడ్రూమ్లు ఇవ్వాలి

నవతెలంగాణ-కోదాడ టౌన్

ప్రజాసమస్యలపై నడిగూడెం మండలం వల్లాపురం గ్రామంలో గంగిరెద్దుల కాలనీలో సీపీఐ(ఎం) పోరుబాట సర్వే నిర్వహించినట్టు మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ తెలిపారు. మండలంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించాలని అన్నారు. ఇంటి స్థలం లేనివారికి ఇంటి స్థలం కొనిపించి డబల్ బెడ్ రూమ్ కట్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల కమిటీ సభ్యులు పి అనిఫ్, కాశిం సాబ్, ఆవుదొడ్డి ఎంకన్న, కాంతయ్య, కోటయ్య, వెంకటమ్మ, నాగమ్మ, పుల్లమ్మ, బూబమ్మ , ప్రసాద్, సైదులు, యాలాద్రి, పుల్లమ్మ, ఎంకమ్మ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్లో 'ఉపాధి'పై కోత ఎత్తివేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్రంలో ఉపాధి కూలీల బడ్జెట్లో ప్రభుత్వం కోత న ం వా రి ం చ ు కో వా ల ని వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు జూకంటి పౌల్ అన్నారు. ఆలేరు మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో గురువారం జాతీయ ఉపాధి గ్రామీణ పనులను, వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు సందర్శించారు. పని ప్రదేశాల్లో వారికున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పనులలో చానా ఇబ్బందిగా ఉన్నదని, పని ప్రదేశంలో టెంట్లు లేవు, మంచినీటి సౌకర్యం లేదు ,ఫస్ట్ ఎయిడ్ కిట్లు లేవని పేర్కొన్నారు. ఊరికి నాలుగైదు కిలోమీటర్లు వెళ్లి ,ఉపాధి కూలీలు నడుచుకుంటూ వెళ్లి పనులు చేస్తున్నారని, రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. పిడి నాగిరెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావును ఏపీవోలు పని ప్రదేశాల్లో అధికారులు పర్యటన చేసి చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ, ఉపాధి కూలీలు ముకుందం, అంజయ్య, కనకయ్య, స్వామి ,ప్రకాష్ ,వడ్లకొండ శ్రీకాంత్, నీరజ, కలమ్మ ,పావని ,సత్తయ్య ,శ్యామల, ఓడుగుల లక్ష్మి ,పోతార అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

శాలివాహన సంఘం ప్రముఖ కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతి వేడుకలను ౕ ం ౕ ం వా ౕ ం నియోజకవర్గ కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి పండ్లు పంపిణీ చేసి మొల్లమాంబ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కుమ్మర సంఘం నాయకులు మాట్లాడుతూ మొల్లమాంబ కుమ్మరి కులంలో జన్మించి వాల్మీకి సంస్కృతంలో రాసిన రామాయణాన్ని తెలుగులో సరళమైన భాషలో రాసిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. మొల్లమాంబ1440 సంవత్సరం నుండి 1530 కాలంలో 16వ శతాబ్దానికి చెందిన ప్రముఖ కవిగా ప్రాచుర్యం పొందినన్నారు. ప్రతి శాలివాహన సంఘం నాయకులు కూడా ఆమెను ఆదర్శంగా తీసుకొని ఆమె అడుగు జాడలు నడుస్తూ ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శాలివాన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు తోటపల్లి కిరణ్, కన్వీనర్ ఏర్కొండ రాము, కొండమల్లేపల్లి మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, మాజీ సర్పంచులు మాడుగుల యాదగిరి, ఎలిమినేటి సాయి, బొడ్డుపల్లి ధనమ్మ, తోటపల్లి కలమ్మ బొడ్డుపల్లి ఎల్లయ్య, మల్లయ్య, యాదగిరి, సిల్వేరు శ్రీధర్, రమేష్, నిరంజన్, తోటపల్లి శ్రీను, రాంబాబు, శ్రీనివాస్, తదితర కుమ్మర శాలువాన సంఘం నాయకులు పాల్గొన్నారు.



దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో 2025బి2026 విద్యా సంవత్సరానికి 6,7,8,9 తరగతులలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ కే. బిల్ కిష్ జహాని ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీ నాటికి అభ్యర్థులు దరఖాస్తులు ఆన్లైన్లో సమర్పించాలన్నారు.

వైభవంగా నమ్మాళ్వార్ పరమపదోత్సవం

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు బుధవారం సాయంత్రం వైభవంగా నమ్మాళ్వార్ పరమ పదం ఘనంగా జరిగింది.అర్చకుల బృందం కన్నులు పండుగ కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు రఘువరన్ ఆచార్యులు మాట్లాడుతూ...పిల్లలమర్రిలో గత 120 సంవత్సరాలుగా ఎంతో వైభవ పేతంగా అధ్యయన బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నయన్నారు .బుధవారంతో అధ్యయనోత్సవాలు ముగిసి గురువారం ఉదయం నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాగ్నికులు మరింగంటి వరదాచార్యులు ధరూరి రాఘవాచార్యులు చింతాడ రామానుజాచార్యులు ఆలయ ధర్మకర్త ఉమ్మెంతల హరిప్రసాద్ ,కమిటీ చైర్మన్ గూకంటి రాజాబాబు రెడ్డి వైస్ చైర్మన్ మంగపండ్ల మల్లికార్జున్ కందగట్ల రాంబాబు, బంగారు కృష్ణయ్య ,బంగారి సైదమ్మ మల్లయ్య కోనేటి కృష్ణ, రాజు, గంపల శంకర్, కుమ్మరిగుంట్ల జానయ్య, అంకంభిక్షం, కట్టెకోల గోపాలకృష్ణరావు, తదితరులు, భక్తులు పాల్గొన్నారు.

కనుల పండగ శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణం

నవతెలంగాణ-చండూరు

మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కమనీయంగా గురువారం జరిగింది. ఆలయ పరిసర ప్రాంతాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. వేకువజామునే వివిధ రకాల పుష్పాలతో స్వామివారికి అలంకరణ చేశారు. తెల్లవారుజామున స్వామి అమ్మవార్ల కళ్యాణం వైభవంగా జరిగింది. స్వామివారి కల్యాణానికి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను దేవాలయ కమిటీ చైర్మన్ గున్ రెడ్డి రమ్య-రామలింగారెడ్డి, ఎండోమెంట్ కార్య నిర్వహణ అధికారి అంబటి నాగిరెడ్డి కలిసి అందజేశారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. వారు తెచ్చిన తలంబ్రాలను స్వామివారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం, కోడి శ్రీనివాసులు అనంత చంద్రశేఖర్ గౌడ్, పల్లె వెంకన్న, కలిమికుండా జనార్ధన్, కృష్ణారెడ్డి, మేకల వెంకన్న, కురుపాటి సుదర్శన్, లకినేనిగూడెం గ్రామ భజన బృందం, కోలాట బృందాలు, కళాకారులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాయిబాబా వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని ఏవీఎం విద్యాసంస్థల ఆవరణలో విద్యాసంస్థల అధినేత కందాల పాపిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ షిరిడి సాయి దేవాలయ 24 వ వార్షికోత్సవం వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులచే లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. వార్షికోత్సవ వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవీఎం పాఠశాల ప్రిన్సిపాల్ కందాల స్వప్నారెడ్డి, అడ్మినిస్ట్రేటర్ కందాల శ్రీకాంత్ రెడ్డి, పాఠశాల అడ్మినిస్ట్రేటర్ జితేందర్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మురుగు కాలువలు లేక ఇబ్బందులు



నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమంలో భాగంగా 16, 18 వార్డులలో సమస్యలపై క్షేత్రస్థాయిలో సర్వే చేయడం జరిగింది. ఈ విషయమై గురువారం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆయావార్డులలో మురుగు నీటి కాలువల సమస్య తీవ్రంగా ఉందని అక్కడి ప్రజలు తమ బృందం దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. అనేక మంది ఇల్లు లేక కిరాయి ఇండ్లలో ఉంటూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యంగా చిన్నం సైదయ్య మిల్లు బజార్‌లో స్మశానానికి వెళ్లే ప్రధాన రహదారిలో రామిశెట్టి బ్రహ్మం వీధి నుండి స్మశానం వరకు మురుగు కాల్వలులేవన్నారు. గాడికొట్టి వదిలేయడంతో నీరు ఎటూవెళ్ళక దుర్గంధంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు గుర్తించామన్నారు. ఈ దారి గుండా స్మశాన వాటికకు, మట్టపల్లి బైపాస్ రోడ్డుకు వెళ్లే అవకాశం ఉందని, రహదారి కూడా సరిగా లేకపోవడంతో అటుగా వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు తుమ్మకొమ్మ యోన, చిన్నం వీరమల్లు,పాశం వెంకటనారాయణ, రేపాకుల వీరస్వామి, శీలం వెంకన్న, పాశం వీరబాబు, వట్టికూటి శ్రీను, తురక విజయ్ తదితరులు ఉన్నారు.

అరబిందో మాత పాఠశాలలోహోలీ సంబరాలు

నవతెలంగాణ-పెనపహాడ్

మండల పరిధిలోని అనంతారం అరబిందో మాత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం హోలీ సంబరాలు నిర్వహించారు. ఆనందోత్సవాల నడుమ వి విద్యార్థులు ఉపాధ్యాయులు ఒకరి మీద ఒకరు రంగులు చల్లుకొని హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు.

అగ్ని ప్రమాదాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల పరిధిలోని గడ్డిపల్లి మోడల్ స్కూల్‌లో గురువారం అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ జె ప్రసన్న కుమారి ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో విద్యార్థులు ఎలా వ్యవహరించాలో సిబ్బంది వివరించారు. నిర్లక్ష్యంగా పొగ త్రాగటం, విద్యుత్ షార్ట్ సర్క్యూట్, వంటగ్యాస్ లీకేజీల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి హడావుడి పడకుండా నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను చర్యలను వారు వివరించారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అందుబాటులో ఉన్న పరికరాలను ఎలా వినియోగించాలో విద్యార్థులచే స్వయంగా డ్రిల్ చేయించారు. దీంతోపాటు అగ్ని నియంత్రించడం తమని కాపాడుకోవడంతోపాటు ఇతరులను రక్షించడంపై మాక్ డ్రిల్ నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది రవిబాబు, ప్రశాంత్, నాగేష్, బిఓపి నరసింహారావు, ఉపాధ్యాయులు నాగరాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో అపోహలు వద్దు



నవతెలంగాణ-క్లాక్‌టవర్

డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపులో అపోహలు వద్దని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం నల్గొండ పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తో కలిసి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఐదు సంవత్సరాలు కాలయాపన చేసి ఎన్నికల ముందు డ్రా తీసి ఇండ్లు కేటాయించిందని అన్నారు. డబుల్ బెడ్రూంలో ఇండ్లకు డోర్లు లేవని, కిటికీలు పలిగిపోయాయని, విద్యుత్, నీటి సౌకర్యం, డ్రైనేజీ సౌకర్యం లేదన్నారు. పతిపక్షాల మాటలు విని లబ్ధిదారులు ఆ ఇండలోకి వెళ్తే ఇబ్బందులకు గురవుతారని వివరించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠితో పాటు వివిధ శాఖల అధికారులతో కలిసి ఇండ్లను సందర్శించి చేపట్టాల్సిన సౌకర్యాలపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లామనా్రు. ఎస్ డిఎఫ్, మున్సిపల్ నిధులు, డీఎంఎఫ్ నిధులను కేటాయించి డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు అన్ని సౌకర్యాలు కల్పించి గతంలో అలాట్మెంట్ చేసిన లబ్ధిదారులకే కేటాయించడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్రి యాదయ్య, బొజ్జ శంకర్, దుబ్బ అశోక్ సుందర్, గురిజ వెంకన్న, చింతపల్లి గోపాల్, పెరిక హరిప్రసాద్, పెరిక అంజయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సంతోషకర వాతావరణంలో హోలీ జరుపుకోవాలి

ఎస్సై గోపికృష్ణ

నవతెలంగాణ-పెనపహాడ్

హోలీ పండుగను సంతోషకర వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై గోపికృష్ణ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యువత ఆదర్శంగా ఉండాలి, ప్రమాదాలకు దూరంగా ఉండాలని, ద్విచక్ర వాహనాలపై వేగంగా వెళ్ళవద్దని,సంప్రదాయ రంగులు ఉపయోగించడం ఆరోగ్యకరం అని తెలిపారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా ఉత్సవం జరుపుకోవాలని, సంప్రదాయ పండుగలు ఏవైనా ప్రజలు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, మహిళలను వేదింపులకు గురిచేసినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థుల దాహార్తి తీర్చడం కోసం 45 వేల విరాళం అందించిన ఎన్ఆర్ఐ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మార్చ్ 13 మన ఊరు మనబడికి గ్రామ దాతలు ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వడం అభినందనీయమని ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మామిడి వెంకన్న అన్నారు. గురువారం మండల పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాల దోసపహాడు యందు విద్యార్థుల త్రాగునీటి దాహార్తిని తీర్చడం కోసం, ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ నిర్మాణం చేయుటకు దోసపహాడు గ్రామానికి చెందిన దొంగరి కమలమ్మ జానకి రామయ్య దంపతుల కుమారుడు దొంగరి కవిత మంగయ్య రూ.45 వేల నగదును ప్రధానోపాధ్యాయులు మామిడి వెంకన్నకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ దాతల సహకారంతో పాఠశాల అభివృద్ధిలో ముందుకు దూసుకుపోవడం శుభ పరిణామన్నారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో భాగస్వాములులై పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రాయికింది వెంకటేశ్వర్లు, వై ఎంకన్న, గ్రామ కార్యదర్శి జానీ వర్మ, దొంగరి పవన్, పందిరి వీరస్వామి,ఫీల్డ్ అసిస్టెంట్ కొండేటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ పట్టణం 16వ వార్డులో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు మాట్లాడుతూ 16వ వార్డులో డ్రెయినేజీ సరిగా లేక వాడుకున్న నీళ్లు ఇళ్లల్లోకి వచ్చి పందులు కుక్కలు కోళ్లు వచ్చి చిందరవందరం చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా చేస్తున్నాయని వీధిలైట్లు లేక మూడు నెలలైనా మున్సిపాలిటీ వారు పట్టించుకోవడంలేదని బజార్ పంపు లేక పక్కింట్లో మోటార్ సహాయంతో నీళ్లు తెచ్చుకుంటున్నారనిఈ సమస్యలు మున్సిపల్ అధికారులు వెంటనే పరిష్కరించాలని వారన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్ గొర్రె ముచ్చు మరి య న్న షేక్ జానీ వెంకటేశ్వర్లు కోటేశ్వరమ్మ కుమారి నికిత చారి షేక్ మీరావలి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

బోధన సిబ్బందిని క్రమబద్ధీకరించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

భవిత కేంద్రాలలో దివ్యాంగులకు విద్యా బోధన అందిస్తున్న ఐఈఆర్‌పీలను ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం క్రమబద్ధీకరించాలని ఐఈఆర్‌పీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెండెం శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పోరెడ్డి కవిత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 2023-24 లెక్కల ప్రకారం 81,000 మంది దివ్యాంగ పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో నమోదు అయి ఉన్నారు. ప్రస్తుతం విద్యాశాఖలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్న దివ్యాంగ పిల్లలకు ప్రత్యేక ఉపాధ్యాయులైన ఐఈఆర్‌పిలు 790 మంది గత 19 ఏండ్లుగా విద్యాబోధన అందిస్తూ కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారు. సుప్రీమ్ కోర్టు మార్చి 7న ఇచ్చిన తీర్పు ప్రకారం భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో దివ్యాంగ పిల్లలకు విద్యాబోధన అందిస్తూ కాంటాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న రోజు వారి వేతనం కింద పనిచేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులను వారి సర్వీసును పరిగణనలోకి తీసుకొని వారికి పేస్కేల్ ఇవ్వాలని తీర్పును వెలువరించడం జరిగింది. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు మైనేని మురళీధర్ రావు ప్రభుత్వాన్ని కోరారు.



సిఎంఆర్ డెలివరీ వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవ తెలంగాణ- భువనగిరి కలెక్టరేట్

రబీ 2023-24 సీజన్ లో మిల్లర్లు ప్రభుత్వానికి సిఎంఆర్ బియ్యాన్ని అందజేయడానికి తుది గడువు 17.03.2025 ఉన్నందున, సిఎంఆర్ డెలివరీ వేగవంతం చేయాలని, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. గురువారం రోజు తన ఛాంబర్ లో రైస్ మిల్లర్స్, అధికారులతో తో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో 96 శాతం బియ్యం డెలివరీ పూర్తి అయ్యినందున మిగతా 4 శాతం బియ్యం తుది గడువు లోపు పంపి జిల్లాను ముందంజలో ఉంచాలని కోరారు. ఖరీఫ్ ధాన్యానికి సంబందించి ఇంకా బియ్యం డెలివరీ చేయనివాళ్లు వెంటనే మొదలు పెట్టాలని తెలిపారు. ఎవరైనా మిల్లర్లు ప్రభుత్వ ధాన్యాన్ని దుర్వినియోగం చేస్తే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా మిల్లర్లు తాము దించుకున్న ధాన్యానికి గాను సరిపడు బ్యాంకు గ్యారంటీని ఇవ్వాలని, రబీ 2022-23 వేలం ధాన్యమునకు గాను తగు చెల్లింపులు పూర్తి చేసి జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టాలని కోరారు.ఈ సమావేశ లో జిల్లా మిల్లర్ ప్రెసిడెంట్ మార్త వెంకటేశం, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్, డి. హరికృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి కె.వనజాత, ఇతర అధికారులు పాల్గొన్నారు .



ప్రజాచైతన్య యాత్ర విజయవంతానికి వాల్ రైటింగ్

నవ తెలంగాణ -రామన్నపేట

రామన్నపేట మండలంలోని 24 గ్రామాలతో పాటు 16 మధిర గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యల అధ్యయనానికి ఈనెల 23 నుండి 28 వరకు నిర్వహించే సిపిఐ (ఎం) పార్టీ ప్రజా చైతన్య పాదయాత్రను ప్రజలు విజయవంతం చేయాలని కోరుతూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో వాల్ రైటింగ్ తో విస్తృత ప్రచారం నిర్వహించారు. 24 గ్రామాలలో 6 రోజులపాటు కొమ్మాయిగూడెం గ్రామం నుండి పాదయాత్ర ప్రారంభమై 132కి.మీ కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు భావాండ్లపల్లి బాలరాజు, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, నాయకులు ఆముద ఆంజనేయులు, రాసాల రమేష్, సత్యం, వెంకట్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

చల్లా లక్ష్మీకాంత్ సేవలు అభినందనీయం

నవతెలంగాణ-సూర్యాపేట

సమాజ సేవలో చల్లా లక్ష్మీకాంత్ సేవలు అభినందనీయమని ఉంద్రుగొండ గిరి దుర్గం డెవలప్మెంట్ చైర్మన్,ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊర రామూర్తి యాదవ్ అన్నారు. లక్ష్మీకాంత్ ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి గా నియామకం అయిన సందర్భంగా మిత్ర బృందం ఆద్వర్యంలో గురువారం స్థానిక కార్యాలయంలో ఆయన్ని ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చల్లా లక్ష్మీకాంత్ ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా నియామకం కావడం ఆ పదవి కే వన్నె తెస్తారని తెలిపారు. చిన్నతనం నుండి స్వయంకృషితో ఎదిగి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు. పేద ప్రజలకు నిత్యవసర సరుకులు,అన్నదానాలు నిర్వహించడం తోపాటు ఎంతోమంది పేద విద్యార్థుల చదువుకు ఆర్థిక సహాయం అందించారని పేర్కొన్నారు. రాజకీయంగా అన్ని పార్టీలతో మంచి సత్సంబంధాలు కలిగి ఉన్నాడని తెలిపారు. మును ముందు ఇంకెన్నో పదవులు అలంకరించి పేద ప్రజలకు సేవలు అందించాలని కొనియాడారు. రాజకీయాల్లో కూడా ఉన్నత పదవులు అధిరోహించాలని తెలిపారు.జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా నియమించడము లో సరైన నిర్ణయం తీసుకున్న రాష్ట్ర కమిటీకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జ్యోతి కరుణాకర్, తండు శ్రీనివాస్ గౌడ్, నిమ్మల వెంకన్న, బైరబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ కు చేరిన 10వ తరగతి ప్రశ్నాపత్రాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఈనెల 21వ తారీకు నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి ప్రశ్నాపత్రాలు గురువారం టౌన్ టు పోలీస్ స్టేషన్ కు చేరుకున్నాయి. మండల విద్యాధికారి బాలునాయక్, పేపర్ కస్టోడియన్లు గుడిపాటి కోటయ్య కందిమల్ల వెంకటరెడ్డి ల ఆధ్వర్యంలో సి ఎస్ డి వో ల సమక్షంలో డిపాజిట్ చేసి లాకప్ కు సీలు వేశారు.

పెద్దవూర : ఈనెల 21 నుంచి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్న పత్రాలు సెట్ -01 గురువారం జిల్లా నుంచి సాగర్ నియోజకవర్గం లోని పలు పెద్దవూర, అనుముల, తిరుమలగిరి సాగర్, నిడమానూరు, త్రిపురారం మండలాల పరిధిలోని ఆయా పోలీస్ స్టేషన్ల కు చేరుకున్నాయి. స్ట్రాంగ్ రూమ్‌లో తేదిల వారిగా భద్రపరిచారు. ప్రశ్న పత్రాలను భద్రపరచుట క్రమాన్ని ఆయా మండలాల విద్యాశాఖ అధికారులు తరి రాము, గుండ కృష్ణ మూర్తి,సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులు రేపాల అశోక్, ఉమ్మడి నారాయణరెడ్డి, గుంటుక రమణారెడ్డి, హిమవంత రెడ్డి, శేషు, రామకృష్ణా రెడ్డి, సైదులు, శ్రీధర్, భీమా లు తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ నుండి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యానికి పెద్ద మచ్చ

నవతెలంగాణ-అర్వపల్లి

అసెంబ్లీ నుండి మాజీ మంత్రి వర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి గారిని సస్పెండ్ చెయ్యడం ప్రజాస్వామ్యానికి పెద్ద మచ్చ అని మాజీ జడ్పీటీసి దావుల వీరప్రసాద్ యాదవ్ అన్నారు.గురువారం ఆయన లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికార పక్షాన్ని ప్రశ్నిస్తునందుకే జగదీష్ రెడ్డి ని సభ నుండి సస్పెండ్ చేశారని అన్నారు.సభలో ప్రతి పక్షాల నోరు మూయించి,ప్రజా సమస్యలు సభలో చర్చించకుండ రేవంత్ సర్కార్ కుట్ర చేస్తుందన్నారు.ఎన్నికలో ప్రజల కు ఇచ్చిన హామీలను రేవంత్ ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-క్లాక్‌టవర్

నల్గొండ మండలం కంచనపల్లి గ్రామంలో ఏపీఎం వినోద అధ్యక్షతన మహిళా సమాఖ్య సంఘం ఎన్నుకున్నారు అధ్యక్షురాలుగా చేకూరి విజయ, ఉపాధ్యక్షురాలు సుమలత కార్యదర్శి అంజమ్మ, కోశాధికారి కల్పన, ఈ కార్యక్రమంలో పార లీగల్ మంచాల నరసింహ , సువర్ణ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్ ఎఫ్ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ రమావత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. గురువారం కొండమల్లేపల్లి ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో సంఘాల సంయుక్త గా నిర్వహించిన షాహిద్ భగత్ సింగ్ స్మారక యువజన ఉత్సవాల పోస్టర్ను ఆవిష్కరించి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణార్పణ చేసినటువంటి భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని అదేవిధంగా ఎస్ఎఫ్ఐ ,డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో సే నోటు డ్రగ్స్ నినాదంతో క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందని ప్రతి విద్యార్థి కూడా డ్రగ్స్, గంజాయి వంటి చెడు అలవాటుకు గురికాకుండా చదువే లక్ష్యంగా ఎన్నుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల నాయకులు జొన్నలగడ్డ చరణ్, ఆర్. శ్రీరామ్, సాయిరాం, శరత్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-రాజాపేట

మండలం నమిళ క్రాస్ రోడ్ వద్ద మంగళవారం డీబీఎల్ ఆటోమొబైల్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవికాలంలో ప్రయాణికులకు దాహార్తి తీర్చేందుకు నేమిల క్రాస్ రోడ్ వద్ద నూతనంగా ప్రారంభించిన డిబిఎల్ ఆటోమొబైల్స్ యజమాని డోంకెన సంపత్ గౌడ్ ఏర్పాటు చేశారు. వేసవికాలం చాలా మంది ప్రయాణం చేస్తూ దాహంతో ఇబ్బంది పడుతున్నారని వారి దాహం తీర్చడానికి (చలివేంద్రం) ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్,రాజపేట ఎస్. ఐ అనిల్ కుమార్, బిజెపి మండల ఉపాధ్యక్షులు మాయకోటి రాజు, శక్తి కేంద్రం ఇంచార్జ్ కుమ్మరి లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ కోయ ఉపేందర్, మాజీ వార్డ్ సభ్యులు మంత్రి రాజు, పండుగ బాబు, వెంకటి మల్లయ్య, నేమిల రాజపేట గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలి

నవతెలంగాణ -బీబీనగర్



మండలంలోని రాఘవాపురం నుండి ఎర్రబెట్టి తండా వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా రాఘవపురం సందర్శించి గతంలో ఎమ్మెల్యే శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని పరిశీలించి మాట్లాడుతూ రాఘవపురం నుండి(వయ బ్రాహ్మణపల్లి) ఎర్రబెట్టి తండా వరకు 7.25 కిలోమీటర్ల నిర్మాణ పనులు ప్రారంభం చేస్తున్నట్టు 2023 మార్చి 23న ప్రారంభించి 2024 సెప్టెంబర్ 9 వరకు పూర్తి చేయాలని నిబంధన ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వహించి నేటి వరకు పనులు పూర్తి చేయలేదని విమర్శించారు, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజనా పథకం కింద మూడు కోట్ల 15 లక్షల ఇరవై తొమ్మిది వేల రూపాయలు నిధులతో పని చేస్తున్నట్టుగా శిలాఫలకం బోర్డుపై ప్రదర్శించినారని అన్నారు, దాంతోపాటు 2024 సెప్టెంబర్ 23 నుండి 2029 సెప్టెంబర్ 22 వరకు మెయింటెనెన్స్ కింద ఐదు సంవత్సరాలుగా 20 లక్షల రూపాయలు ఖర్చు చేయనున్న ఇట్టి పనులను కోర్టుకు వెళ్లి కేసు వేసి పనులు దక్కించుకున్న శ్రీ రాఘవేంద్ర కన్స్ట్రక్షన్ వాళ్ళు రెండేళ్లు అయినా పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పంచాయతీ రాజ్ డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీర్ పర్యవేక్షణలో జరగాల్సిన పనులు ఎందుకు ఆగిపోయినాయో సమాధానం చెప్పాలని అన్నారు. ఈ రోడ్డు పనుల గురించి స్థానిక ప్రజలు పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ పనుల్లో పురోగతి లేదని అన్నారు ,కేంద్ర ప్రభుత్వ పథకం మైనప్పటికీ కేంద్రం 60శాతం, రాష్ట్ర 40 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా అట్టి నిధులను వెంటనే రాబట్టేందుకు స్థానిక ఎంపీ ఎమ్మెల్యేలు కృషి చేయాలని అన్నారు. రోడ్డు నిర్మాణ పనుల్లో సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని వెంటనే పనులు పూర్తి చేయాలని లేని పక్షంలో మూడు గ్రామాల ప్రజల సహకారంతో పెద్ద ఎత్తున పోరాటం చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, లక్ష్మీదేవి గూడెం గ్రామ మాజీ సర్పంచ్ ధర్మ బస్వా రెడ్డి, సీనియర్ నాయకులు మేకల బాలయ్య, మండల కార్యవర్గ సభ్యులు కందాడి దేవేందర్ రెడ్డి ,మండల కమిటీ సభ్యులు మంద కిరణ్ కుమార్, దొడ్డి, బాలయ్య, కొక్కలకొండ బిక్షపతి, బండి బాలకృష్ణ, మేకల శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.



చైర్మెన్ కొప్పుల వేణారెడ్డికి సన్మానం

నవతెలంగాణ-సూర్యాపేట

వ్యవసాయ మార్కెట్ కమిటీచైర్మెన్‌గా కొప్పుల వేణారెడ్డి నియామకం కావడం పట్ల మున్సిపల్ కాంట్రాక్టర్స్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి నివాసంలో వేణారెడ్డి ని వారు బొకే లు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్టర్ ల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంట్రాక్టర్ లు సయ్యద్ జలీల్ పాషా, దాసరి కిరణ్, బాబూజి రావు, శ్రీనివాస రెడ్డి, రాంబాబు, శివరాత్రి కృష్ణయ్య, అంగడి ఉపేందర్, తండు పరమేష్, బత్తుల సురేష్, వీరాచారి, కోల నాగరాజు, సయ్యద్ అబ్దుల్ రహమాన్, ఆర్ నాగరాజు, రాపోలు మహేష్, ఈదుల సుదర్శన్, శశి, బూక్య మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వేణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన కొప్పుల వేణా రెడ్డిని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరుపున శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం స్థానిక రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి నివాసంలో వేణారెడ్డి ని అసోసియేషన్ ఆధ్వర్యంలో బొకేలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు.రైస్ మిల్లర్స్ తరుపున రైతుల అభివృద్ధి కోసం కమిటీ కి పూర్తి స్థాయిలో సహకరిస్తామని అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బోనాల రవీందర్, ఉపాధ్యక్షులు కక్కిరెని చంద్రశేఖర్ ,సభ్యులు కొత్త ఆంజనేయులు, బండారు సత్యనారాయణ, మహంకాళి రామ్మూర్తి, పోతుగంటి నరసింహారావు, చల్లా శీను, రాచర్ల వెంకటేశ్వరరావు ,గుండా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు అరెస్ట్

నవతెలంగాణ-రాజాపేట



మండలంలోని జాల గ్రామానికి చెందిన సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డిని బుధవారం వేకువ జామున రాజపేట పోలీసులు అరెస్టు చేశారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా ముట్టడికి బయలుదేరకుండా గుంటి మధుసూదన్ రెడ్డిని అరెస్టు చేసి సొంత పూచి కత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచుల బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలని అరెస్టు వల్ల సమస్యలు పరిష్కారం కావని అన్నారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-రాజాపేట

ఉత్తమ విద్యార్థి భూక్య ప్రసాద్‌కు యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్టీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు రాంజీ నాయక్ చౌహాన్ మంగళవారం ఆర్థిక సాయం చేశారు. పుట్టగూడెం గ్రామం చెందిన భూక్యా ప్రసాద్ నాయక్ సిద్దిపేట ప్రభుత్వ పాఠశాల చదవుతున్నాడు. తనకు అమ్మ నాన్న చిన్న తనంలో చనిపోయారు. సిద్దిపేటలో హాస్టల్ ఉంటూ కేలో ఇండియా ఆకడామీలో శిక్షణ పొందుతున్నాడు. ఇటీవల జరగిన 9వ, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని అందులో టైమ్ ట్రాయల్ 6 కిలోమీటర్లు సిల్వర్ మెడల్, మాస్ స్టార్ట్ 10 కిలోమీటర్లు గోల్డ్ మెడల్ సాధించాడు. మౌంటెన్ బైక్ సైక్లింగ్ ఛాంపియన్షిప్ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈనెల 28 నుండి 31 వరకు జరుగు పోటీలకు తెలంగాణ నుండి భూక్య ప్రసాద్ నాయక్ ప్రతినిత్యం వహిస్తున్నాడు. హర్యానా లో జరిగే జాతీయ పోటీలలో పాల్గొంటాడని కోచ్ సంజీవ్ తెలిపాడు. అతనికి ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉండడంతో సైక్లింగ్ కి కావాల్సిన సైకిల్ షఉస్ జెర్సీ హెల్మెట్ మొత్తం రెండు లక్షల రూపాయల వరకు అవసరమున్నాయి. ప్రసాద్ అనాథ కావడంతో, అతని ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే కావడంతో సాయం చేయాలని రాంజీ నాయక్ కోరుతూ తన వంతు బాధ్యతగా ఆర్థిక సహాయం రూ.5 వేలు అందజేశారు. దాతలు ఎవరైనా ఉంటే 96400 41237 నెంబర్‌కి ఫోన్‌పే చేసి మెసేజ్ ప్రసాద్ అని పోస్ట్ చేయాలని రాంజీ నాయక్ కోరారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-రాజాపేట



మండల పరిధిలోని రఘునాథపురం గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో ఎన్ఆర్ఇజిఏ నిధుల నుండి రూ.15 లక్షల విలువైన సిసి రోడ్ల పనులను మంగళవారం ప్రారంభించారు. గ్రామ ప్రజలు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బింగి రమేష్, తాజమాజీ ఎంపీటీసి బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, తాజమాజి సర్పంచ్ గడిపెల్లి శ్రావణ్ కుమార్, యాదాద్రి భువనగిరి జిల్లా జనరల్ సెక్రటరీ బల్ల యాదేష్, రాజపేట మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్ల మహేష్, కటకం గణేష్, కలకుంట్ల సంపత్, బత్తెమ్ బాలరాజు, కుడుదుల బాలనర్స్, అదుపు భాస్కర్, చల్లూరు చిన్నపోశయ్య, కొన్నేరమచంద్రం, బతెం అశోక్, తమ్మలి అశోక్, వండే శ్రీను, తమ్మలి పెద్దిరాజు పాల్గొన్నారు.

భవిత కేంద్రంలో హోలీ వేడుకలు

నవతెలంగాణ-రాజపేట

మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో గురువారం ప్రత్యేక అవసరాలు గల పిల్లలతో ప్రత్యేక ఉపాధ్యాయురాలు సంధ్యారాణి ఫిజియోథెరపిస్టు స్రవంతిలు హోలీ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అవసరాల పిల్లలు టీచర్ ఫిజియోథెరపిస్ట్‌లపై రంగులు చల్లారు. మోదుగు పూలతో ప్రత్యేకంగా రంగులు తయారు చేశారు. పిల్లలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు వారు చెప్పారు. ఈ కార్యక్రమం నిర్వహణ పట్ల ఎంఈఓ చందా రమేష్ సంతోషం వ్యక్తం చేసి వారికి మండలంలోని ఉపాధ్యాయులందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు చెప్పారు. సాంప్రదాయ రంగులతో హెూలీ జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.

17,18 తేదీల్లో కలెక్టరేట్ వద్ద అంగన్వాడీల వంటవార్పు నిరసన-సీఐటీయూ

నవతెలంగాణ-క్లాక్‌టవర్

రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ లు ఎదుర్కొంటున్న సమస్యల మీద మార్చి 17 18 తేదీల్లో జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని అంగన్వాడి సెంటర్లు బంద్ చేసి వంటావార్పు కార్యక్రమం కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించడం జరుగుతుందని సీఐటీయూ జిల్లా నాయకులు అవుట రవీందర్ తెలిపారు. గురువారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమస్యలతో కూడుకున్న మెమొరండం నల్గొండ జిల్లా అధికారి కార్యాలయంలో సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. సీఐటీయూ జిల్లా నాయకులు అవుట. రవీందర్. మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ఎదుర్కొంటున్న సమస్యల మీద. 24 అంశాలతో కూడుకున్న వినతి పత్రము ఇవ్వడం జరిగింది రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్లకు కనీస వేతనం 18000 ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని అనేకా అంశాల మీద మార్చి 17 18 తారీకుల్లో కలెక్టరేట్ ముందు జరగబోయే ధర్నా. రెండు రోజులపాటు వంట వార్పు కార్యక్రమంలో ఉంటుంది అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరనైనది. సిఐటియు జిల్లా నాయకులు అద్దంకి నరసింహ మాట్లాడుతూ. ఇప్పటికే నల్గొండ ప్రాజెక్టు పరిధిలో ఉన్న సిడిపిఓ కి జరుగుతున్న కార్యక్రమం నోటీసులు కూడా అందజేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ అంగన్వాడి టీచర్ల హెల్పర్ల బతుకులు మారటం లేదని. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలని. తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే విజయలక్ష్మి. లక్ష్మమ్మ. మంగ.భారతి. నిర్మల నాగమణి. తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా బహుజన బిడ్డలు ఏకగ్రీవంగా ఎన్నికైన కావడం శుభసూచకం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా బహుజన బిడ్డలు ఏకగ్రీవంగా ఎన్నికైన కావడం శుభసూచకమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ గురువారం అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా ఐదుగురు బహుజన బిడ్డలే ఏకగ్రీవంగా ఎన్నిక కావడం శుభసూచకమని, బహుజన రాజ్యాధికారానికి ఇది తొలిమెట్టని ఎమ్మెల్సీలుగా ఎన్నికైన శంకర్ నాయక్,నెల్లికంటి సత్యం,అద్దంకి దయాకర్, విజయశాంతిలకు అయన శుభాకాంక్షలు తెలియజేశారు. అన్ని పార్టీలు కూడా బహుజనులకే ఎమ్మెల్సీలుగా ఇవ్వడం హర్షించదగ్గ పరిణామమని ఇప్పటికైనా అన్ని పార్టీలు సామాజిక న్యాయం పాటించి పార్టీ పదవుల్లో అవకాశం కల్పించాలని కోరారు.

ఘనంగా ఎమ్మెల్సీ కవిత పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-నకిరేకల్

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకుని గురువారం పట్టణంలో బిఆర్ యస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యల్లపు రెడ్డి సైదిరెడ్డి, చల్ల కృష్ణారెడ్డి, నూక సైదులు, యాతకుల సోమన్న, చెరుకు వెంకటాద్రి, వంటే పాక సుందర్, శ్రీకాకోళ్ళ మిథున్, మేకల రమేష్, మండలం కృష్ణ, రాజశేఖర్, , అంజయ్య సతీష్, బొడ్డు వెంకన్న, జమాల్ పాల్గొన్నారు.

గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా చూడాలి

నవతెలంగాణ-చండూరు

మండలంలోని వేసవి దృష్ట్యా గ్రామాలలో నీటి ఎదటి లేకుండా చూడాల్సిన బాధ్యత గ్రామ సెక్రెటరీలదే అని మండల ఎంపీడీవో బండారి యాదగిరి అన్నారు. గురువారం గ్రామ సెక్యూరిటీలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని తుమ్మలపల్లి గుండ్రపల్లి, కస్తాల గ్రామాలలో నీటి ఎదటి తీవ్రంగా ఉందని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. గ్రామాలలో తిరిగి సమస్యలు తెలుసుకోవాలన్నారు. నీటి మోటర్లు రిపేరు లేకుండా ఇప్పటికప్పుడు చూసుకోవాలన్నారు. వేసవికాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ నరసింహ, ఎంపీ ఓ మాధవ రెడ్డి, ఆర్డబ్ల్యూసీ రామచంద్రం, టెక్నికల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభ నిర్వహణ

నవతెలంగాణ-నార్కెట్ పల్లి

పట్టణ కేంద్రంలోని గ్రామపంచాయతీలో గురువారం గ్రామసభ నిర్వహించడం జరిగిందని ఈవో సుభానుద్దీన్ తెలిపారు గ్రామ ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు నల్లా బిల్లులు గ్రామపంచాయతీకి రావలసిన పలు రకాల పన్నులను సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని గ్రామంలో దోమల నివారణకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు ఎంపీటీసీలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి: డీపీఓ

నవతెలంగాణ- కేతపల్లి

ప్రస్తుత వేసవి సీజన్లో గ్రామాలలో తాగునీటి ఎద్దడి నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి కే వెంకయ్య అన్నారు.గురువారము కేతేపల్లి మండలంలోని చీకటిగూడెం గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో అందరూ పంచాయతీ కార్యదర్శులతో మంచి నీటి సమస్య, ఇంటి పన్ను వసూళ్లు, సానిటేషన్, ఉపాధి హామీ పనులను మరియు నర్సరీ పనులనులపై సమీక్ష చేసినారు. ప్రస్తుత వేసవికాలం దృష్టిలో పెట్టుకొని మంచి నీటి సమస్య యెక్కడ తలెత్తకుండా చూడాలని పైప్ లైన్ మరమతులు చేసి లీకేజీలు అరికట్టాలని అని అన్నారు., ఇంటి పన్ను వసూళ్ల ప్రస్తుతం మన మండలం 77 శాతం వున్నదని, తేధి 20.03.2025 వరకు 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో యం. పి.డి.ఓ బి. శ్రీనివాసరావు, యం.పి.ఓ జి. నాగలక్ష్మి మిషన్ భగీరథ ఏఈఈ సాయికుమార్, ఏపిఓ సురేందర్ వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జాగ్రఫీ పుస్తకం ఆవిష్కరించిన బిక్షమయ్యగౌడ్

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,బూడిద బిక్షమయ్యగౌడ్, గురువారం రాత్రి మాజీ ఎమ్మెల్యే గారి కార్యాలయంలో విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎంల్ రాజుగౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ జాగ్రఫీ పుస్తకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకులు టీ నరసింహ, ఎం నరేష్, జై అజయ్‌కుమార్, సందీప్‌గౌడ్, మహేష్ పాల్గొన్నారు.

తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్లమాంబ

నవతెలంగాణ-తిరుమలగిరి

సామాన్యులకు అర్థమయ్యే రీతిలో అచ్చ తెలుగు నుడికారంతో రామాయణాన్ని రచించి ప్రజలకు అందజేసిన కవయిత్రి మొల్లమాంబ గొప్ప దార్శనికురాలని మండల శాలివాహన సంఘం అధ్యక్షులు పాలబిందల యాదగిరి వ్యాఖ్యానించారు. మండల కేంద్రంలో గురువారం మండల శాలివాహన సంఘం ఆధ్వర్యంలో మొల్లమాంబ 585వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా శాలివాహనులు మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ రామాయణాన్ని సరళంగా రచించి శ్రీకృష్ణదేవరాయల మన్ననలు పొందిన కవయిత్రి మొల్ల జీవితం అందరికీ ఆదర్శం అన్నారు. తెలుగు కవిత రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని పొందడంతో పాటు నాటి సమాజంలో నెలకొన్న లింగ కుల వివక్షతను బద్దలు కొట్టి చరిత్రలో చిరస్థాయిగా మొల్లమాంబ నిలిచిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు పాలబిందెల శేఖర్, కార్యదర్శి సోమయ్య, సహాయ కార్యదర్శి రాములు, కోశాధికారి కొండయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్, గౌరవ సలహాదారులు మల్లయ్య, సుభాష్, శేఖర్ (లెక్చరర్), శ్రీనివాసులు (ఉషశ్రీ), సోమయ్య (లైబ్రేరియన్), వెంకటేశ్వర్లు (టీచర్), ఉపేందర్, ఎల్లయ్య, ఉప్పలయ్య, సిలివేరు ఊషయ్య, చిన్న రాములు, సళ్ళ రవి తదితర శాలివాహన సంఘ సభ్యులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ రూరల్:

రామాయణాన్ని తొలిసారిగా తెలుగులో రచించిన మొల్లమాంబ బడుగు బలహీన వర్గాల నుండి ఉద్యమించిన తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతి సందర్భంగా గురువారం స్థానిక పట్టణంలోని అమరవీరుల స్థూపం ఎదురుగా కుమ్మరి సంఘం మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు మలికంటి వెంకటయ్య ఆమె చిత్రపటానికి ఘనంగా పూలమాలతో నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ బహుజన సంఘం నాయకులకు శాలువాలలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బండ్ల వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ శ్రీ మొల్లమాంబ జయంతి సందర్భంగా ఆమె ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. సంస్కృతంలో ఉన్న 25 వేల శ్లోకాలతో ఏడు ఖండాలతో ఉన్న రామాయణాన్ని మొల్లమాంబ గారు 871 శ్లోకాలలో 8 ఖండాలతో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో సంక్షిప్తంగా సరళంగా తెలుగు భాష లోకి కేవలం ఐదు రోజుల్లోనే తెలుగులోకి అనువదించి అందరికీ అర్థమయ్యే రీతిలో రామాయణాన్ని రచించిన తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మల్లమాంబ అని అన్నారు. చిన్నతనం నుంచే దైవభక్తి ఉండడం వల్ల రామాయణం రాయాలనే ఆలోచన బీజం బాల్యం నుంచే పడిందన్నారు. నేటి సమాజంలో ప్రస్తుత పరిస్థితుల్లో మహిళల నుండి విద్యావంతుల నుండి ఇలా చరిత్ర సృష్టించగల పుస్తకాలు రాయాలని సాహిత్యపరంగా మహిళామూర్తులు ఎదగాలని అని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రవెల్లి దుర్గయ్య ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు వజ్రగిరి అంజయ్య, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, కుమ్మరి సంఘం మిర్యాలగూడ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మల్లికంటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి:

జిల్లా కేంద్రంలోని కుమ్మరివాడ చౌరస్తా వద్ద గురువారం కవయిత్రి మొల్లమాంబ 584వ జయంతి వేడుకలు కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పలు పార్టీలకు చెందిన నాయకులు ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. మొల్ల మాంబ కుమ్మర్ల ఆడపడుచు వీరు రామాయణాన్ని సంస్కృతంలో నుండి అందరికీ అర్థమయ్యేలా తెలుగులోకి అనువదించిన మొట్టమొదటి మహా కవయిత్రి అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్, మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడురు నరసింహ, పట్టణ బీ ఆర్ఎస్ అధ్యక్షులు సభ్యులు ఎవీ కిరణ్ కుమార్ జనగాం పాండు, రచ్చ శ్రీనువాస్, మాజీ చైర్మన్లు ఎనబోయిన ఆంజనేయులు, నువ్వుల ప్రసన్న సత్యనారాయణ మాజీ కౌన్సిలర్స్ బిజెపి పట్టణ కమిటీ అధ్యక్షులు రత్నపురం బలరాం, సుర్వి శ్రీనివాస్, బట్టుపల్లి రామచంద్రయ్య భువనగిరి పట్టణ కుమ్మర సంఘం అధ్యక్షులు తాడూరు అంజయ్య, కార్యదర్శి బాల్ శంకర్, కోశాధికారి రాజ్ కుమార్, మాజి కౌన్సిలర్ తాడురు భిక్షపతి ఉన్నారు.

సంస్థాన్ నారాయణపురం:

గురువారం మండల కేంద్రంలో తొలి తెలుగు మహిళ కవయిత్రి మొల్ల 485వ జయంతి వేడుకలను స్థానిక కుమ్మర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మొల్ల విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కుమ్మర సంఘం అధ్యక్షులు చిలువేరు నరసింహ, కుమ్మరి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు చిలువేరు అంజయ్య, మాజీ అధ్యక్షులు చిలివేరు అంజయ్య, సిలివేరు వీరేశం, సింగిల్ విండో డైరెక్టర్ బొడ్డుపల్లి గాలయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొన్రెడ్డి నరసింహ, ప్రధాన కార్యదర్శి చిలువేరు వెంకటేష్, కోశాధికారి చిలువేరు సైదులు, కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి శేఖర్, బొడ్డుపల్లి లోకనాథం, చిలువేరు సాయిబాబా, చిలువేరు బిక్షమయ్య, మాజీ వార్డు సభ్యులు చిలువేరు శంకర్, చిలువేరు కృష్ణ,చిలువేరు నంజీవ,ఎంకులు,భిక్షమయ్య,వెంకటేశం, మహిళా అంగన్వాడి ఉద్యోగులు చిలువేరు అరుణ, సునీత, ఆశ వర్కర్ సరిత పాల్గొన్నారు.

చౌటుప్పల్:

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో కుమ్మరి సంఘం అధ్యక్షులు సిలివేరు కృష్ణ ఆధ్వర్యంలో తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్లమాంబ 585వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిలివేరు నర్సింహా, ఊషయ్య, వెంకటేశం, గాలయ్య, విజయ్‌కుమార్, ముత్యాలు, సత్తయ్య, లింగస్వామి, నరేశ్ పాల్గొన్నారు.

జగదీశ్‌రెడ్డి బహిష్కరణ తగదు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మాజీమంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు, గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని ,అసెంబ్లీ నుండి బహిష్కరించడం తగదని, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఆలేరు మాజీ శాసనసభ్యులు, బూడిద బిక్షమయ్యగౌడ్ గురువారం తీవ్రంగా ఖండించారు. అనేక ప్రజా సమస్యలు, అసెంబ్లీ వేదికగా పరిష్కరించాలని, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ మాట్లాడుతున్న జగదీశ్వర్ రెడ్డిని, ఉద్దేశపూర్వకంగానే బహిష్కరణ చేశారని ఆరోపించారు. స్పీకర్‌ని సైతం ఒక్క మాట అనలేదని తెలిపారు. ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయలేక ఇలాంటి చర్యలకు అనుకుంటున్నారని చెప్పారు. స్పీకర్ తండ్రీ లాంటివారని తప్పుడు ఆరోపణలు సృష్టించి బహిష్కరించడం తగదన్నారు. ఢిల్లీలో ఉన్న రేవంత్‌రెడ్డి, అసెంబ్లీలో శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, ప్రశ్నించే గొంతుకను అంచివేయాలని ఉద్దేశపూర్వకంగా సస్పెండ్ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. శుక్రవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ నిర్ణయాన్ని ఎండగడుతూ నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు.

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకు సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్

శాసనమండలి సభ్యునిగా నూతనంగా ఎన్నికైన సీపీఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యంను గురువారం హైద్రాబాద్‌లోని మగ్దుంభవన్‌లో సీపీఐ మండలకార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి పార్టీ జిల్లా నాయకులతో కలిసి ఆయనను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకత్వానికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినందుకు పార్టీ నాయకత్వానికి, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

మర్రిగూడ:

ఎమ్మెల్సీగా ఎన్నికైన కామ్రేడ్ నెల్లికంటి సత్యం ను గురువారం హైదరాబాదులోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి,శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఈదుల బిక్షం రెడ్డి,రైతు సంఘం జిల్లా కోశాధికారి బుర్ర శేఖర్,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు జక్కల అంజయ్య,మండల కార్యవర్గ సభ్యులు ఆకుల రఘుమయ్య తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్:

ఎమ్మెల్సీగా ఎన్నికైన సీపీఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం యాదవ్‌ను హైదరాబాద్ మగ్దూం భవన్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా సీపీఐ నాయకులతో కలిసి గురువారం చౌటుప్పల్ మండల సిపిఐ కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి నెల్లికంటి సత్యం యాదవ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకత్వానికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినందుకు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వానికి ప్రత్యేకంగా జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. నెల్లికంటి సత్యం యాదవ్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సిపిఐ మరింత బలపడే అవకాశం ఉందని శేఖర్ రెడ్డి తెలిపారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి న్యాయం జరుగుతుందని నెల్లికంటి సత్యంకు ఎమ్మెల్సీ ఇవ్వడంతో తేటతెల్లమైందని అన్నారు.సన్మానించిన వారిలో కొరిమిద్దె శ్రీనివాస్, మాజీ సర్పంచ్ దుబ్బాక భాస్కర్,బచ్చనగోని గాలయ్య యాదవ్,సిలివేరు అంజయ్య కలకొండ సంజీవ పాల్గొన్నారు.